

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

**కరీంనగర్**

**పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల**

బుధవారం 25 సెప్టెంబర్ 2024 15 పేజీలు


## మధ్యాహ్న భోజనానికి

# అరువు బియ్యం..





- బడి పిల్లల బాధలు పట్టని అధికారులు 2లో..
- నెల రోజుల నుండి ప్రభుత్వ విద్యార్థుల పాట్లు

సూర్య, రాయికల్

ప్రజల బాగోగులు చూసే పెద్ద సార్లు.. మా బాధలు మీకు కనిపించడం లేదా.. అరువు బియ్యం తెచ్చుకొని అన్నం తింటున్న మా కష్టాలు మీకు ఆగుపించడం లేదా..ఉన్న ఊరు లో ఉన్నతమైన చదువు నేర్చుకోవాలన్న మా ఆశను,మీ అలసత్వం తో మాకు అడియాశ చేస్తున్నారు. మధ్యాహ్న భోజనం అంటూ ప్రభుత్వాలు విద్యార్థుల బాగోగులు చూస్తుంటే, పర్యవేక్షించాల్సిన పాలకులు,అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం ఏంటండి, కలెక్టర్ గారు మీరైనా మా మొర ఆలకించండి, మాకు మధ్యాహ్న భోజనానికి బియ్యాన్ని సరఫరా చేయించండి అంటూ దీనంగా వేడుకుంటున్నారు.

### ప్రభుత్వ పాఠశాలాల్లో చదివే విద్యార్థులు

## అన్ని రంగాల్లో రాణించాలి

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య, తిమ్మాపూర్ 2లో..





## ఫర్టిలైజర్ యాజమానులు

# చెప్పిందే వేదం

సూర్య, చందుర్తి

- నాణ్యతలేని కంపెనీల కమిషన్లకు కక్కుర్తి పడుతున్న యజమానులు
- అర్హత, అనుభవం లేకున్నా వారు చెప్పిన మందులను వాడి మోసపోతున్న రైతులు 2లో..
- దుకాణాలపై అధికారుల పర్యవేక్షణ లోపం

### దేవాలయాల అభివృద్ధికి

## పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలి

సూర్య, మంథని



- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్
- కాళేశ్వరం-మంథని- రామగిరి సర్క్యూట్ అభివృద్ధి చర్యలు
- గౌతమేశ్వర ఆలయం వద్ద 2027 పుష్కరాల నిర్వహణకు చర్యలు

2లో..

### డబల్ బెడ్ రూమ్ కాలనీలో

## తాగునీటి సమస్య పరిష్కారం

- బోర్ మోటార్‌కు మరమ్మతులు, మిషన్ భగీరథ నీటి విడుదల

సూర్య, గంభీరావుపేట 2లో..



# మధ్యాహ్న భోజనానికి అరువు బియ్యం..

**సూర్య రాయికల్**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చేర్ల కొండాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు.రాయికల్ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న చర్ల కొండాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత 25 రోజుల నుండి మధ్యాహ్న భోజనం వండడానికి విద్యార్థులకు బియ్యం రాకపోవడంతో, విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నది.దీంతో పాఠశాలలో విద్యను బోధిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు గ్రామంలో మధ్యాహ్న భోజనానికి బియ్యాన్ని రోజు అరువుగా తీసుకొచ్చి పిల్లలకు వంట చేపిస్తూ,మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్నారు. అధికారుల దృష్టికి రోజు తీసుకెళ్తున్న,పాఠశాల విద్యార్థులను పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఉపాధ్యాయులు వాపోతున్నారు.మా గ్రామ పిల్లలంటే అధికారులకు అంత చులకన అయ్యిందా అంటూ పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల పరిస్థితిని ఎవరు పట్టించుకోకపోవడంతో గత రెండు రోజుల క్రితం జిల్లా అధికారుల దృష్టికి సమస్య పరిష్కరించాలని సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు విన్నవించారు.కానీ ఇప్పటికీ సంబంధిత శాఖ అధికారులు స్పందించక పోవడం శోచనీయం.ఇప్పటికైనా ప్రభుత్వ బడి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని,మధ్యాహ్న భోజనానికి తక్షణమే బియ్యాన్ని సరఫరా చేయాలని గ్రామ మాజీ సర్పంచ్ ఆర్మూరి లక్ష్మీనారాయణ,పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలి

**- దేవాలయాలు, పర్యాటక అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ**

**సూర్య మంథని**

మంథని ప్రాంతంలోని దేవాలయాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. మంగళవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మంథని లోని మహా లక్ష్మి దేవాలయంలో దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌతమేశ్వర దేవాలయాన్ని పురావస్తు శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం పురపాలక కార్యాలయంలో దేవాలయాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్మా ట్లాడుతూ, కాళేశ్వరం దేవాలయం, మంథని పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలను సందర్శించామని అన్నారు. కాళేశ్వరం -మంథని- రామగిరి సర్క్యూట్ ను అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాళేశ్వరం దేవాలయం లోపల, పరిసరాలో అభివృద్ధి పనులు చేపట్టి, భక్తులకు అవసరమైన వసతులు ఏ రకంగా కల్పించాలనే అంశం పై కాళేశ్వరంలో చర్చించామని అన్నారు. గోదావరి నది ఏ రకంగా శుభ్రం చేయాలి, పుణ్య స్నానాలు చేసేందుకు అవసరమైన షవర్, మహిళలకు స్నానాల గదుల ఏర్పాటు మొదలగు అంశాలను చర్చించామని అన్నారు. మంథని లోని మంత్రపూత క్షేత్రంలో బౌద్ధ కాలం, జైనుల కాలం నాటి విగ్రహాలు దొరికాయని, ఇక్కడ దేవాలయాలను సందర్శించి పెద్దలు, అర్చకులు అధికారులతో చర్చించి అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. మంథనిలోని దేవాలయాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసేందుకు , వచ్చే భక్తులకు కావాల్సిన సదుపాయాల కల్పన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి రూపొందించే ప్రణాళికల్లో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు. 2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని, దానికి సంబంధించి ఘాట్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గౌతమేశ్వర ఆలయం వద్ద పుష్కారాల సమయంలో పార్కింగ్ ఎక్కడ చేయాలో పరిశీలించాలని అన్నారు. మంథనిలో ఉన్న దేవాలయానికి ఒక గుడి నుంచి మరో గుడికి హెరిటేజ్ వాకింగ్ చేసే దిశగా ప్రణాళిక చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయాలకు సంబంధించి కామన్ పార్కింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా కళాభారతి లాంటి భవనం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయాలని అన్నారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని పట్టణంలో 6 దేవాలయాలు 2 కిమి రెడియస్ లో ఉన్నాయని అన్నారు. సిలేశ్వర సిద్దేశ్వర దేవాలయం పురావస్తు శాఖ పరిధిలో ఉంటుందని అన్నారు. గౌతమేశ్వర ఆలయం వద్ద స్నానాల ఘాట్, షవర్లు, స్నానపు గదులు ఏర్పాటు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, స్కంద పురాణం క్రింద గౌతమేశ్వర ఆలయ పురాణం తెలుసుకొని దీనికి సంబంధించి లైట్ షో, వాటర్ షో ఏర్పాటు అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మహాలక్ష్మి ఆలయం వద్ద ఉన్న మహాలక్ష్మి చెరువు ఆక్రమణలు తొలగించి పునరుద్ధరిస్తామని, చెరువులో డ్రైనేజీ వాటర్ కలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యాటకశాఖ పరిధిలో రామగిరి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, తహసిల్దార్, పురావస్తు శాఖ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ యజమానులు చెప్పిందే వేదం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలములో వివిధ గ్రామాలలో బినామీ పేర్లతో అనుమతి పొందిన ఫర్టిలైజర్ దుకాణాలు నెలకొల్పి అర్హత అనుభవం లేని దుకాణదారులు పంట పొలాలకు వేసే ఎరువులు గుళికలు క్రిమిసంహారక మందులు విత్తనాలు నాణ్యతలేని వాటిని కమిషన్లకు కక్కుర్తి పడి యజమానులు తెప్పించి వారికి ఏమీ తెలియకున్న రైతులను నమ్మేస్తూ ఇది వాడితే ఇంత దిగుబడి వస్తది అది వాడితే అదిక దిగుబడి వస్తది ఇది కొత్త కంపెనీ అని పంట పొలాలపై వాటిని రైతులచే వేయించి తీరా సమయానికి పంట పొలాలు ఎరుపు రావడం పిలుకలు పెట్టకపోవడం జరుగుతుంటే దానికి కూడా వీరు ఎంతో తెలిసినట్టు భూసార లోపం అని దానికి ఇది వాడాలి అది వాడాలి అంటూ రైతుల చే ఎరువులను క్రిమిసంహారక మందులను గుళికలను కొనుగోలు చేయిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని కొంతమంది రైతు నాయకులు ఆరోపిస్తున్నారు తెలిసిన రైతులు సంబంధిత వ్యవసాయ అధికారాలను సంప్రదించగా పోషకాలు ఉన్న ఎరువులను మాత్రమే వాడాలని పంట పొలాలకు డిఏపి తప్ప వేరే ఇతర ఎరువులను వాడరాదని వారు సూచిస్తున్నారని అయినా రైతులు ఫర్టిలైజర్ యజమానులను నమ్మి మోసపోతున్నారని కొంతమంది మండల రైతులు వాపోతున్నారు అక్షరం రాని ఫర్టిలైజర్ యజమాని వ్యవసాయ పంటల గురించి తెలవని యజమానులు రైతులను ఇంత మోసం చేసిన వ్యవసాయ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాలం చెల్లిన క్రిమిసంహారక మందులు గుళికలు కూడా తెలవని రైతులకు ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారని సంబంధిత వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి రైతులకు మోసం జరగకుండా చర్యలు తీసుకోవాలని అర్హత ఉన్న వ్యక్తులకు మాత్రమే ఫర్టిలైజర్ దుకాణాలకు అనుమతి ఇవ్వాలని అర్హత అనుభవం లేని వ్యక్తులు దుకాణాలలో యజమానులుగా ఉండకుండా బినామీలు లేకుండా అసలైన వ్యక్తులు దుకాణాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పలువురు ఆరోపిస్తున్నారు దీనిపై మండల వ్యవసాయ అధికారి దుర్గరాజును వివరణ కోరగా ఎప్పటికప్పుడు పంట సాగుపై సదస్సులు నిర్వహిస్తున్నామని సదస్సులకు రైతులు హాజరై పాల్గొని వారు సాగు చేస్తున్న క్షేత్రాలకు సిబ్బందిని తీసుకెళ్లి పంట సాగు గురించి తెలుసుకోవాలని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి ఏమైనా లోపాలు ఉంటే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు



# ప్రభుత్వ పాఠశాలాల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**సూర్య తిమ్మాపూర్**

ప్రభుత్వ పాఠశాలాల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మోడల్ స్కూల్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్, డీఈవో జనార్ధన్ రావు తో కలిసి విద్యార్థులకు బూట్లు , సాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో యూనిఫామ్, బూట్లు, పౌష్టికాహారం తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లాలోని 22,318 మంది విద్యార్థులకు బూట్లు, సాక్సులు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 15,500 మందికి పంపిణీ చేశామన్నారు. ఒక్కో విద్యార్థికి బూట్లు మూడు జతల సాక్సులు అందిస్తున్నామన్నారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ విద్యార్థులు, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ జనార్ధన్ ,డీపీఓ రవీందర్ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, టూరిజం ఆఫీసర్, యూత్ కోఆర్డినేటర్ రాంబాబు, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఈఓ మధుసూదన్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వనజ, సీనియర్ పీజీటీ అంజి, పీఈటీ నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# డబల్ బెడ్ రూమ్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలోని బీసీ కాలనీ డబల్ బెడ్ రూమ్ సముదాయంలో 10 రోజుల నుండి తాగునీటీ సమస్య ఉండడంతో సోమవారం రోజున "తాగునీటీ కోసం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా" అనే" శీర్షిక "సోమవారం సూర్య ప్రచురించగా ఎట్టకేలకు మిషన్ భగీరథఅధికారులు స్పందించి భగీరథ నీటిని అధికారులు సరఫరా చేశారు. బోర్ మోటార్ కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ చొరవతో మరమ్మతులు చేయించారు. "సూర్య దినపత్రిక" కు డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య గొల్లపల్లి**

పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గొల్లపల్లి మండలంలోని కేజీవీబి బాలికల ప్రభుత్వ వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల తరగతులను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన బోధనను అంది స్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలనీ తెలిపారు. చదు వులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు. అనంతరం పరిసరాలు కలియ తిరుగుతూ పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థను, పాఠశాల కాంపౌండ్ వాల్ ను పరిశీలించారు. నిల్వ ఉన్న డ్రైనేజీ నీరును ఎప్పటి కప్పుడు శుభ్రపరుస్తూ శానిటేషన్ చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమములో బీసీ వెల్ఫేర్ సాయిబాబా, ఎమ్మార్వో, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే నంబర్ వన్ అవినీతిపరులు బీఆర్ఎస్ నేతలే

**- సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా కేటీఆర్ తేల్చుకో - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రపంచంలోనే బీఆర్ఎస్ నేతలకు మించిన అవినీతిపరులు ఎవరూ లేరని, పచ్చ కామెర్లు ఉన్నవారికి లోకమంతా పచ్చగా కనిపిస్తున్నట్లు వారి వైఖరి ఉందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. గత బీఆర్ఎస్ పాలకులు వివిధ ప్రాజెక్టులను తక్కువకు కాంట్రాక్టర్లకు అప్పగించి తర్వాత ప్రజాధనం దోచు కునేందుకు ఇష్టారాజ్యంగా అంచనాలు పెంచారని ఆరోపించారు.మంగళవారం వెలిచాల రాజేందర్ రావు విలేఖరులతో మాట్లాడారు. టిఆర్ఎస్ నేతలు గత పదేళ్ల కాలంలో వారు చేసిన అక్రమాలే ఇందుకు నిదర్శనమని మండిపడ్డారు. 3016 కోట్లకు సంబంధించిన అమృత్ టెండర్లపై నానాయాగి చేస్తున్న మాజీ మంత్రి కేటీఆర్ గత బీఆర్ఎస్ పాలనలో పెంచిన అంచనాలు, అవకతవకలపై ఏం సమాధానం ఇస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఈ అవకతవకలపై కచ్చితంగా విచారణ జరిపి తీరుతుందని పేర్కొన్నారు. వీటన్నింటినిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేందుకు సిద్ధంగా ఉన్నావా.. కేటీఆర్ అని ప్రశ్నించారు.మాజీ మంత్రి కేటీఆర్ ఒక అబద్దాల కోరు అని, అభాండాలు వేయడంలో దిట్ట అని ధ్వజమెత్తారు. అవగాహన రాహిత్యం తోనే అమృత్ టెండర్లపై ఆరోపణలు గుప్పిస్తున్నారని పేర్కొన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టు మొదలు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, అంబేద్కర్ విగ్రహం, కలెక్టరేట్లు సెక్రెటరీ నిర్మాణం దాకా అన్నిట్లో గత బీఆర్ఎస్ సర్కార్ మొదట తక్కువ ధరకు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి ఆ తర్వాత అంచనాలు అమాంతం పెంచిందని ఆరోపించారు. ఇలా లక్షల కోట్ల రూపాయల ప్రజాదనాన్ని గత పాలకులు దండుకున్నారని మండిపడ్డారు.ఈ వ్యవహారాలు అన్నింటిపై విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నదని తెలిపారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన పనులు తక్కువకు ఇచ్చుడు తర్వాత అమాంతం పెంచుడు గత బీఆర్ఎస్



పాలకుల ఘన నిర్వాకమని పేర్కొన్నారు. పచ్చకామెర్లు ఉన్నవారికి లోకమంతా పచ్చగా కనపడ్డట్టు ఉన్నది బీఆర్ఎస్ నేతల వైఖరి అని దుయ్యబట్టారు. ప్రపంచంలోనే భూతద్దం పెట్టి వెతికినా బీఆర్ఎస్ నేతల లాగా వైఖరి ఎక్కడా కూడా కనిపించదని మండిపడ్డారు. 10 ఏళ్ల కాలం పాటు దోచుకున్న చరిత్ర మీద అని ఆరోపించారు. మీ కుటుంబం దోచుకు తిన్నట్లు ప్రపంచంలో ఎవరూ దోచుకు తినలేదని ఆరోపించారు. ప్రజాధనాన్ని ప్రజలకు కాకుండా తమ బంధువులకు దోచిపెట్టిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆరోపించారు. కెసిఆర్, కేటీఆర్ హరీష్ రావు ప్రజలను మోసం చేశారని, కేటీఆర్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రజాధరణ పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై అభాండాలు వేస్తున్నారని, ఇదంతా ప్రజలంతా గమనిస్తున్నారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. వాస్తవాలు మసలు కొని మెలగాలని హితవు పలికారు.

## శాతవాహన యూనివర్సిటీ కి వీసీని వెంటనే నియమించాలి

**- మచ్చ రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి**

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లాలో ఉన్న శాతవాహన యూనివర్సిటీ కి వీసీ నీ వెంటనే నియమించాలని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వీసీల నియామకం చేయడం లో ప్రభుత్వ ఆలస్యం ఎందుకని, వీసీలు లేకపోవడం వల్ల యూనివర్సిటీలో రోజురోజుకు విద్యాప్రమాణాలు దెబ్బతింటున్నయాని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్డిమాండ్ చేశారు.

## నియామకం

**సూర్య కొత్తపల్లి**



వోపా కరీంనగర్ నియోజకవర్గ న్యాయ సలహాదారులుగా న్యాయవాది బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బెజ్జంకి శ్రీకాంత్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా బెజ్జంకి శ్రీకాంత్ మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గ వోపా పెద్దలు మరియు జిల్లా వోప పెద్దలందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేసినారు .తనపై ఇచ్చినటువంటి బాధ్యతను సంపూర్ణంగా నిర్వహిస్తానని చెప్పారు. తన నియామకం కు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు భీమా తీసుకోవాలి

**- మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్**

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి లోని వీధి వ్యాపారులు, సంఘం లోని సభ్యులు భీమా తప్పనిసరిగా చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సంఘాలలో, వీధి వ్యాపారులకు లోన్ అందించాలని, లోన్ అందరూ కట్టే విధంగా చూడాలని అన్నారు. సంఘంలో ఉన్న సభ్యులతో పాటు వీధి వ్యాపారులు కూడా ఇన్సూరెన్స్ చేసుకునేలా చూడాలని అయన అన్నారు. ఈ సమావేశంలో మెప్మా ఇంచార్జి టిఎంసి మానస, పలు బ్యాంకుల మేనేజర్లు, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి, సీఎల్ ఆర్పీలు, టౌన్ కమిటీ సభ్యుడు సలీం, ఆర్పీలు, వీధి వ్యాపారులు పలువురు పాల్గొన్నారు.

## మాడిశెట్టి నర్సయ్య కళ్ళు సజీవం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన 60 ఏండ్ల మాడిశెట్టి నర్సయ్య అకాల మరణం చెందడం దురదృష్టకరమే అయినప్పటికి ఆయన కొడుకు మాడిశెట్టి రాజేష్ సకాలంలో స్పందించి తన తండ్రి నేత్రాలను దానం చేయడానికి ముందుకు రావడం జరిగిందని శాతవాహన లయన్స్ క్లబ్, కాళేశ్వరి లయన్స్ బాధ్యులు లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, లయన్ కంది జ్యోతి ఒక ప్రకటనలో తెలియజేశారు. సమాచారం అందిన వెంటనే నర్సయ్య పార్థివ దేహం నుంచి జత నేత్రాలను సేకరించి హైదరాబాదు ఎల్వి ప్రసాద్? ఆసుపత్రికి పంపిచడం జరిగిందని తెలియజేశారు. ఒక్కరి నేత్రదానంతో ఇద్దరికి చూపు ప్రదానం చేయబడుతుందని లయన్ నాయకులు అన్నారు. అకాలం మరణం చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులు 9949700037 లేదా 9849059538 నెంబరుకు సమాచారం అందించిన వెంటనే నేత్రాలను సేకరించడానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మపూర్ వాస్తవ్యులు, నర్సయ్య బంధువులు వి సతీశ్, జి నర్సింహారెడ్డి, జి సతీష్ కుమార్తో పాటు సీనియర్ లయన్స్ కోల అన్నారెడ్డి, కొండ రాధిక, కోల లావణ్య, సిహెచ్ రాంమోహన్ రావు, పి సురేందర్, రాగి వందన, చింతల లావణ్య, సిద్ధి సరిత, కొండూరి రాధిక తదితర లయన్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.పద్మపాని సొసైటీ సూపర్వైజర్ లక్ష్మణ్ మాట్లాడుతూ రేకొండ గ్రామంలో మూడు వందల మందికి పైగా ఉచిత రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించామని సిజన్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 120 మందికి రక్త పరీక్షలు చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి,పద్మపాని సొసైటీ లింక్ వర్కర్ కనుకం మమత,వైద్యాధికారులు,ఎల్ టి కనుకయ్య ,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ సి బి ఎస్ ఈ లో ఆరోగ్య పరీక్ష కేంద్రం

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సి బి ఎస్ ఈ లో సోమవారం మంగళవారం రోజులలో సూర్య చెస్ట్ హాస్పిటల్ బృందం ద్వారా విద్యార్థులకు శ్వాసకు సంబంధించి నటువంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల యొక్క పరీక్షల ఫలితాలను బట్టి తల్లిదండ్రులకు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒక ఆరోగ్య పరీక్ష నిర్వహించడం మా పాఠశాలలో ఒక భాగంగా ఉంటుందని ఈ సంవత్సరం శ్వాసకు సంబంధించినటువంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందుకు సహకరించినటువంటి సూర్య చెస్ట్ హాస్పిటల్ డాక్టర్ వినయ్ కుమార్ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ భార్గవ్ గారు నిరంజన్ గారు అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 28న యోగా బోధకుల పోస్టుల భర్తీకై ఇంటర్వ్యూ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రిలో యోగా బోధకుల పోస్టుల భర్తీలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 90 పోస్టులను భర్తీ చేయనున్నట్లు కరీంనగర్ ఆయుష్ శాఖ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ యస్రబ్ సుల్తానా, కరీంనగర్ డిపిఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 842 యోగ బోధకుల పోస్టులను భర్తీ చేయనుండగా అందులో కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో 90 పోస్టులను భర్తీ చేయనున్నట్లు వారు చెప్పారు.కరీంనగర్లో 15 మంది పురుష అభ్యర్థులు 15 మంది స్త్రీలు ,పెద్దపల్లి జిల్లాలో లో 10 మంది పురుషులు 10 మంది స్త్రీలు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 8 మంది పురుషులు 8 మంది స్త్రీలు జగిత్యాల జిల్లాలో 12 మంది పురుషులు 12 మంది స్త్రీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.పురుష బోధకులు నెలకు కనీసం 32 యోగా తరగతులను, స్త్రీ బోధకులు కనీసం 20 యోగా తరగతులకు హాజరు కావాలన్నారు.పురుష యోగ బోధకులకు ఒక తరగతికి 250 చొప్పున 8వేల రూపాయలు స్త్రీ యోగా బోధకులకు 5 వేలు పారితోషకం ఉంటుందన్నారు. ఈ పోస్టుల భర్తీకై ఇంటర్వ్యూను కరీంనగర్ రామనగర్ లోని ఆయుష్ ఆయుర్వేద ఆసుపత్రిలో ఈనెల 28 శనివారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు .ఈ పోస్టులకు కనీస అర్హత పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ తో పాటు మినిమం ఆరు నెలల యోగా సర్టిఫికెట్ ఉండాలని ,అభ్యర్థులు 45 సంవత్సరంలోపు ఉండి యోగా నైపుణ్యాన్ని కలిగి ఉండాలని వారు చెప్పారు .ఈ యోగా బోధకుల పోస్టులు పార్ట్ టైం విధానంలో భర్తీ చేయనున్నట్లు చెప్పారు.

## బ్రాహ్మణకుంటను సందర్శించిన ఇరిగేషన్ అధికారులు

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని బ్రాహ్మణ కుంట శిఖం భూమిని నీటి పారుదల శాఖ అధికారులు మంగళవారం సందర్శించారు. బ్రాహ్మణ కుంట శిఖం భూమి కబ్జాలకు గురవుతుందని ప్రగతి భవన్ తో పాటు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం పలు పత్రికలలో ఈ వార్తలు ప్రచురితం కావడంతో స్పందించిన అధికారులు కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం. సుధాకర్,ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ బి. రూప్లా నాయక్,సహాయ ఇంజినీర్ లు శిఖం భూమి ఎఫ్ టీ ఎల్ పరిది, బఫర్ జోన్ పరిధిని పరిశీలించారు.ఈ సందర్బంగా కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్ మాట్లాడుతూ బ్రాహ్మణ కుంట శిఖం భూమి, ఎఫ్ టీ ఎల్ పరిధిని సమగ్ర సర్వే చేసి నివేదికను ఉన్నత అధికారులకు నివేదిస్తామని తెలిపారు.శిఖం పరిధి, చెరువు పరివాహక ప్రాంతం తర్వాత 9 మీటర్లు వరకు ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించారు.అలాగే భూ ఆక్రమణ చట్టం 1905 ప్రకారం చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు తెలియచేసారు.






## ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా "స్వచ్ఛతహే సేవ" కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ లో గల వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో మంగళవారం రోజున ,జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా "స్వచ్ఛతహే సేవ" కార్యక్రమాన్ని నిర్వహించామని కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ జి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల పరిధిలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాన్ని సేకరించి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు.అనంతరం కళాశాల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ వాలంటీర్లతో కలిసి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మెంబర్ ఆఫ్ ద సొసైటీ వినోద్ వివిధ విభాగధిపతులు, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## 25 నుండి వయోవృద్ధుల వారోత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఈనెల 25 నుండి వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉత్సవాలలో భాగంగా వయోవృద్ధులకు అవగాహన సదస్సులు, వసతి గృహాల్లోని వృద్ధులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. వయోవృద్ధులకు ఉన్న హక్కులపై అవగాహన కోసం 'వాక్ థాన్' నిర్వహిస్తామని తెలిపారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టాలు, వయోవృద్ధులు హెల్ప్ లైన్ పై గ్రామస్థాయి అధికారులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులు, వారి అమ్మమ్మలు, నాయనమ్మలు, తాతలతో 'గ్రాండ్ పేరెంట్స్ డే' నిర్వహిస్తామని తెలిపారు. అక్టోబర్ 1న జిల్లాస్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహిస్తామని అన్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం

**సూర్య-కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో నీ కాలువగడ్డ సమీపంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. అనంతరంకోరుట్ల ఆవోపా అధ్యక్షుడు కోటగిరి మహేష్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంగా మార్చడాన్ని పునఃపరిశీలించాలని అభ్యర్థిస్తూ తెలంగాణ ప్రభుత్వము ఇటీవల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని సుర వరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంగా పేరు మార్పు నిర్ణయంపై ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ కోరుట్ల తరపున మేము మా మిక్కిలి బాధ, నిరాశను వ్యక్తం చేయాలని చేయమనిశ్రీ పొట్టి శ్రీరాములు భాషాపరమైన రాష్ట్రాల ఏర్పాటుకు తన ప్రాణాలను త్యాగం చేశారు, మరియు తెలుగు మాట్లాడే ప్రజల ఐక్యత కోసం చేసిన ఈ త్యాగం చాలా మహో న్నతమైనదనీ ఆయన త్యాగానికి తెలుగు ప్రజల మధ్య అపారమైన ప్రాముఖ్యత ఉంది, ముఖ్యంగా మా ఆర్యవైశ్యులలో కూడా. ఇలాంటి మహో



న్నత వ్యక్తులు ఎప్పటికీ మరువబడరని మా నమ్మకం అన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి సేవలకు కూడా ఎంతో గౌరవం కలిగి ఉన్నాము కానీ, ఈ విశ్వవిద్యాలయానికి పేరును మార్చడం మా ఆర్యవైశ్యుల తో పాటు తెలుగు రాష్ట్రాల జనాభా మొత్తం భావోద్వేగాలను దెబ్బతీసింది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు ప్రజల భాషాపరమైన ఐక్యతకు శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన విశిష్ట సేవలు ఎనలేనివి అందుకే ఈ విశ్వవిద్యాలయానికి ఆయన పేరే కొనసాగాలని మా బలమైన అభ్యర్థన అని అన్నారు.కాబట్టి, మేము తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అనే పేరును యథాతథంగా కొనసాగించాలని వినయపూర్వకంగా అభ్యర్థి స్తున్నాము. అదే సమయంలో, మేము తెలంగాణ ప్రభుత్వానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరుతో మరొక ప్రఖ్యాత విద్యాసంస్థకు పేరు పెట్టాలని వినయపూర్వకంగా సిఫార్సు చేస్తున్నాము.మా ఆర్యవైశ్యుల భావోద్వేగాలను గౌరవించి పొట్టి శ్రీరాములు వారసత్వాన్ని కొనసాగిస్తారని మేము ఆశిస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీలి సంతోష్, బొద్దుకూరి శ్రీమన్నారాయణ, కోటగిరి ప్రసాద్ ,ఎల్లంకి శ్రీధర్, కంటాల భాస్కర్ ,చోడరపు రాంప్రసాద్ ,మోటూరి రవీందర్, ముత్యపు హరిప్రసాద్, మంచాల రాజలింగము, గంగిశెట్టి కృష్ణ ,ఉప్పుగండ్ల అశోక్, నీలి శ్రీనివాస్, ముక్క లక్ష్మీనారాయణ ,ముక్కాషామ్, కోటగిరి రాజశేఖర్, వేణుగోపాల్, మానుక రవీందర్, తోపాటు ఆవోప సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత సిలిండర్ మంజూరు పత్రాల పంపిణి

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామా నికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో చెప్పిన ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే సిలిండర్‌కు సంబంధించిన ప్రొసీడిం గులను పంపిణీ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగ్ రావు. ఈ సంద ర్భంగా నర్సింగ్ రావు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించిన మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ ప్రియాంక సురేష్ గౌడ్. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సింగ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎల్లప్పుడూ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు దానిలో భాగంగానే మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేసి తమ చిత్తశుద్ధిని ప్రభుత్వం చాటుకుందని పేర్కొన్నారు అదేవిధంగా రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. సన్నారకం వడ్లు పండించే రైతులకు 500 రూపాయలు బోనస్ ఈ పంటనుండే ఇస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం సైతం రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుగ్గిల్ల ప్రియాంక సురేష్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కర లింబాద్రి, కాంగ్రెస్ నాయకులు గోపు సురేష్, శంకర్, గోవర్ధన్, రేషన్ డీలర్లు సత్యనారాయణ, మురళి, మరియు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల టౌన్**



జాతీయ సేవా పథక ఆవిర్భావ దినో త్సవ వేడుకలు జగిత్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశలో నే సామాజిక సేవా దృక్పథం అలవర్చుకోవాలని, ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు విభిన్న నైపుణ్యాలను అలవర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేశ్,ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, పిజి కళాశాల ప్రిన్సిపల్ వెంకట రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎండి అప్సర్, జే రాకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోప పోషణ కలిగిన పిల్లలపై ప్రత్యేక దృష్టి

**- ఐసిడిఎస్ రూరల్ సూపర్వైజర్ లావణ్య**

**సూర్య జగిత్యాల అర్బన్**



లోప పోషణ కలిగిన పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి ఐసిడిఎస్ ద్వారా అదనపు ఆహారాన్ని అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల రూరల్ సూపర్వైజర్ లావణ్య అన్నారు. పోషణ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం రూరల్ మండలం మోరపల్లిలోని అంగన్వాడి కేంద్రాలలో హెల్త్, ఐసిడిఎస్ సంయుక్త గృహ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సూపర్వైజర్ లావణ్య అంగన్వాడి,ఆశ కార్యకర్తలతో కలిసి లబ్ధిదారుల గృహాలను సందర్శించారు. గర్భిణీలు, బాలింతలు, బరువు తక్కువ ఉన్న పిల్లలకు వారు తీసుకోవలసిన పౌష్టికాహారంపైన అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల బరువులను తూచ డం ద్వారా లోప పోషణ స్థాయిని గుర్తించడం జరుగుతుందన్నారు. లోపపో షణ కలిగిన పిల్లలకు అంగన్వాడి కేంద్రాలలో ప్రత్యేకంగా బాలామృతం ప్లస్ అందించి వారి పోషణ స్థాయిని పెంచడం జరుగుతుందని తెలిపారు. లోప పోషణ కలిగిన పిల్లల విషయంలో తల్లిదండ్రులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సంకోజు పద్మారాణి, జమున, శైలజ, ఆశా కార్యకర్త సత్యవాణి పాల్గొన్నారు.

## సంకేత భాష పై దివ్యాంగులు పట్టు సాధించాలి

**- జిల్లా వైద్యాధికారి సమీయుద్దీన్**

**సూర్య జగిత్యాల**



సంకేత భాష పై దివ్యాంగులు పట్టు సాధిస్తే, బాగా చదివి, నైపుణ్యం పెంపొ ందించుకొని వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలను అందుకునే అవకాశం లభిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.డి. సమియుద్దీన్ పేర్కొన్నారు. నిన్నటి నుండి ప్రారంభమైన అంతర్జాతీయ సంకేత భాష వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం జగిత్యాల మైనారిటీ రెసిడేన్షియల్ పాఠశాల విద్యార్థులకు సంకేత భాష పై అవగాహన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ పద్మ, విద్యార్థులకు చెవుడు రాకుండా తీసుకోవాల్సిన నివారణా, నియంత్రణా చర్యల గురించి సూచనలు, సలహాలు జాగ్రత్తలు తెలిపారు, సంకేత భాష పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోజిల్లా యన్.సి.డి ప్రోగ్రాం అధికారి డా. అర్చన, ఖిలగడ్డ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. సంతోష్, పాఠశాల కోఆర్డినేటర్ శ్రీధర్, స్టాఫ్ నర్స్ రవి, ఆరోగ్య పర్యవేక్షకులు బి. మురళీధర్, ఎం శ్యాంసుందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలంలోని చిల్వకోడూరు అంగన్ వాడి సెంటర్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా పిల్లలకు సంబంధించిన రిజిస్టర్ నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. 0-6 సంవత్సరాల వయ స్సు గల పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారు రోజు వస్తున్నారా అని వారి అటెండెన్స్ వివరాలను కలెక్టర్ చెక్ చేశారు. రోజు వారికి ఇచ్చే ఆహార మెనూను, వయస్సుకు తగ్గట్టుగా పొడవు, బరువు ఉన్నారా, వారికి దేనికి సంబంధించిన ప్రోటీన్స్ ఆహారం ఇస్తున్నారు, బరువు తక్కువగా ఉన్న వారికి బాలామృతం ఇస్తున్నారా లేదా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలని కలెక్టర్ సూచించారు. అంగన్ వాడి సెంటర్లో గర్భిణీలు, బాలింతలు ఎంతమంది ఉన్నారు, వారికి సంబంధించిన వివరాలను, వారికి పంపిణీ చేసే ప్రోటీన్స్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారి వెంట జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేష్, బి. సి. వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, సంబంధిత అధికా రులు, తదితరులు పాల్గొన్నారు

## రైతు మిత్ర సంఘం అభివృద్ధికి సహకారం అందివ్వాలి

**సూర్య,రాయికల్**



మండలంలోని అల్లీపూర్ రైతు మిత్ర ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సభ్యులు, అల్లిపూర్ పరిసర గ్రామాల రైతులు నాబార్డ్ వారి సౌజన్యంతో అల్లిపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ స్థాపించడం జరిగిందనీ, ఇట్టి రైతు సంఘం అభివృద్ధికి సహకారం అందివ్వాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డికి సంఘ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యు లు మాట్లాడుతూ ప్రస్తుతం 500 మంది రైతులను సభ్యులుగా చేర్చుకోవ డం జరిగిందనీ,కంపెనీ ఎరువులు విత్తనాలు లైసెన్సులు పొంది తక్కువ ధరకు విత్తనాలు,ఎరువులు రైతులకు అందజేస్తున్నాం అని,రైతులకు మరిం త సౌకర్యం గాను, లాభదాయకంగానూ ఉండుటకు సహకరించాలని వారు కోరారు.ధాన్యం కొనుగోలు అమ్మకం నిర్వహించుటకు అల్లీపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం డిసిఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని రైతు మిత్ర సంఘంకు కేటాయించాలని,అలాగే సంఘ బలోపేతానికి సహకరించాలని వినతి పత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అల్లిపూర్ రైతు మిత్ర ఫార్మార్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం చైర్మన్ అత్తినేని శంకర్,డైరెక్టర్లు మెక్కొండ రాంరెడ్డి, అతినేని రాజ న్న, వెంకటేష్,రాజలింగం, దేవేందర్, సాయి, రాజారెడ్డి, రాకేష్‌పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య పెగడపల్లి**




సైబర్ నేరాల పట్ల యువతి, యువ కులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ సత్తయ్య అన్నారు. మండ ల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల, విద్యార్థులకు సైబర్ మోసాలు, నేరాలు, రోడ్డు ప్రమాదాలు, యువత పెడదారిన పట్టకుండా, గంజాయి నిర్మూలన లాంటి అంశాలపై, జిల్లా పోలీస్ కళా బృందంచే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మాయలో పడి మోసపోవద్దని, మోసపోయినట్లయితే తక్షణమే 1930 ఫిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాల్లో ఎలాంటి ఘటన చోటు చేసుకున్న 100 కు డయల్ చేయాలని తెలిపారు. సదస్సులో పిసి సంపత్ గౌడ్, కళాబృందం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అవగాహన కార్యక్రమం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి మండలాల గ్రామీణ మంచి నీటి సహాయకుడు ట్రైనింగ్‌లో భాగంగా మొదటి రోజు హాండ్ పుంపు రిపేరు పైన ప్రతి గ్రామ నుండి వచ్చినటు వంటి గ్రామ నీటి సహాయకులుకు మేట్పల్లీ మండల ఆఫీసు నందు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిం ది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో ఇబ్రహీంపట్నం చంద్రశేఖర్, ఎంపీడీవో మేట్పల్లీ రామ కృష్ణ, ఎంపివో మహేశ్వర్ రెడ్డి, మిషన్ భగీరథ డిఈలు ఆనంద్ ప్రేమ్‌బీ ఏఈలు అఖిల్ రాజేందర్ మల్లేష్,జ్ఞానేశ్వర్‌లు పాల్గొన్నారు.

# డైరెక్టర్ (పా) గా ఐఏఎస్ అధికారిని నియమించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో డైరెక్టర్ (పా)గా ఐఏఎస్ అధికారిని నియమించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి దృష్టికి తీసుకుపోతామని రామగిరి మండల బీజేపీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. బిజెపి పార్టీ గతంలో సింగరేణి వ్యాప్తంగా కైరిగూడ నుండి సత్తుపల్లి వరకు కోల్ క్యాడర్ ఏర్పాటు చేస్తే ఇంకా నాలుగు లక్షల మందికి జీవన ఉపాధి దొరుకుతుందని బిజెపి పార్టీ అధ్యయనం చేసిందని, తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ కంపెనీ సింగరేణి కంపెనీ 40,000 మంది కార్మికులు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఆరు జిల్లాలకు సంబంధం ఉన్న సింగరేణి కంపెనీ లో గతంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ కంపెనీ వాళ్ళ సొంత కంపెనీ లాగా పయోగించుకుంటున్నారని, కార్మికుల సంక్షేమాన్ని ప్రభావిత గ్రామాల్లో అభివృద్ధి భూ నిర్వాసితుల సమస్యలు పట్టించుకోవడం లేదు రాజకీయ జోక్యం ఎక్కువవుతుందని, రాను రాను సింగరేణి కంపెనీ ఏమైతుందో అని కార్మికులు ఆందోళన చెందుతున్నారని, సింగరేణి సంస్థలో అధికారులు ఉద్యోగాలు చేయాలంటే భయపడుతున్నారని, జిఎంలు, డైరెక్టర్లు తమ బాధ్యత సక్రమంగా నిర్వహించి బొగ్గు ఉత్పత్తి చేయాలని, కంపెనీ లాభాల బాటలో నడిపియాలని ఆలోచన చేస్తుంటే రాజకీయ నాయకులు వారి స్వార్థ కోసము అధికారులను, డైరెక్టర్లను, జీఎంలను బెదిరిస్తూ వారి పనులు చేసుకుంటున్నారని, గతంలో సింగరేణి నష్టంలో ఉంటే బిజెపి ప్రభుత్వం ఆదుకొని సింగరేణి అభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉండే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజకీయ నాయకుల జోక్యం సింగరేణి వ్యాప్తంగా వ్యాపించిందని, రాజకీయ నాయకుల వల్ల భవిష్యత్తులో సింగరేణికి నష్టం వచ్చేలాగా ఉందని, సింగరేణి సంస్థకి సంబంధించిన సమస్యలు, అధికారుల సమస్యలు, కార్మికుల సమస్యలు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, భూ నిర్వాసిత సమస్యలు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, బీజేపీ సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్, పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ రహదారిలో అర్హులకు అందని న్యాయం

## - నేటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అర్హులకు న్యాయం చేయాలి

**సూర్య, మంథని**



గ్రీన్ ఫీల్డ్‌లో భాగంగా మంథని మండలం పుట్టపాకలో అర్హులకు న్యాయం జరగ లేదని,ప్రతి ఒక్కరిని గుర్తించి అర్హులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పుట్టపాక మాజీ ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుట్టపాకలో అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేయకుండానే అర్హులకు అన్యాయం చేశారని, ఆయన మండిపడ్డారు.పుట్టపాక గ్రామం లో నామమాత్రం బోరు బావులకు పెద్ద మొత్తం లో డబ్బులు చెల్లించారని, సంవత్సరాలుగా ఉన్న పాత బోరు బావులకు తక్కువ మొత్తంలో అధికారులు డబ్బులు చెల్లించారని ఆయన ఆరోపించారు.అంతేకాకుండా గతంలో మహబూబ్‌పల్లి పుట్టపాక రైతులకు ప్రభుత్వ భూములు ఇచ్చినప్పటికీ వారికి కాకుండా అధికారులు అనర్హుల పేర్లు గెజిట్లో పెట్టి వారికి డబ్బులు చెల్లించారని ఆయన ఆరోపించారు. అర్హులైన వారికి న్యాయం చేయకుండా అనర్హులతో అధికారులు కుమ్మక్కై వారికి డబ్బులు చెల్లించాలన్నారు.నేటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తి స్థాయిలో విచారణ చేయించి అర్హులైన వారికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తోకల వినోద్ కుమార్,కన్నూరు మల్లయ్య, నవుళ్ళ ఓదేలు,వట్కాపురం గట్టయ్య, నక్క రమేష్,తోకల లక్ష్మణ్,వట్కాపురం పోషాలు, మంథని పోషం,ఏట సుగుణ, తోకల మల్లేష్, మంథని పోశం, స్వామి,కన్నూరి సదానందం, వట్కాపురం చంద్రయ్య, వట్కాపురం సద్దయ్యలు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు ఋతుక్రమము

# వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహణ

**సూర్య కమాన్‌పూర్**



ఈరోజు పెద్దపల్లి జిల్లా లోని జెడ్పి హెచ్ ఎస్ కమాన్పూర్ నందు పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాదికరిత కేంద్రం కో ఆర్డినేటర్ దయా అరుణ జెండర్ స్పెషలిస్ట్ చెంద్రు స్వప్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పటు చేసిన సంకల్ప్ 100 రోజుల కార్యక్రమంలో బాగంగా ఆడపిల్లల సంఖ్య రోజు రోజు కు తగ్గిపోతుందని ఆడపిల్లల రేటును పెంచడం శిశు మరణాల రేటును తగ్గించడమే బేటీ బచావో బేటీ పడవో ముఖ్య ఉద్దేశమని తెలిపారు.పిల్లల బద్రత కొరకై పని చేసే హెల్ప్‌లైన్ నంబర్లు పోక్సో చట్టము లింగ నిషేద చట్టము బాల్య వివాహ నిషేద చట్టము లింగ వివక్ష ఋతుక్రమము వ్యక్తిగత పరిశుభ్రత క్లోత్ ప్యాడ్ వినియోగం ఉపయోగాలు సైబర్ నేరాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టార్ విజయ్ కుమార్ ఉపాధ్యాయ భృందం పిడి రేణుక పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన

# ఆపిల్ కిడ్స్ పాఠశాల ఉపాధ్యాయురాలు

**సూర్య కమాన్‌పూర్**



కమాన్పూర్ ఆపిల్ కిడ్స్ పాఠశాల చెందినటువంటి మాటేటి రాజమణి, భూలక్ష్మి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డుసు ఈరోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ట్రస్మా ఆధ్వర్యం, కరీంనగర్‌లో తీసుకోవడం జరిగింది ఈ అవార్డ్సు రావడం చేత పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి వారికి అభినందనలు తెలియపరిచారు.

## జిల్లా స్థాయి పోటీలకు

# న్యూ బ్రిలియంట్ స్కూల్ విద్యార్థి సాయి తేజ ఎంపిక

**సూర్య జూలపల్లి**



జిల్లా స్థాయి పోటీలకు న్యూ బ్రిలియంట్ స్కూల్ విద్యార్థి సాయి తేజ ఎంపికయ్యారు. పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో మంగళవారం జరిగిన పాఠశాల క్రీడల్లో 17 ఏళ్లలోపు విభాగం కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన మండల కేంద్రంలోని న్యూ బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థి సంగెం సాయితేజ క్రీడా నైపుణ్యాన్ని పాఠశాల కరస్పాండెంట్ కొండ సత్యం అభినందించారు. ఈ సందర్భంగా కొండ సత్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి పాఠశాల యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని, చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని అందుకు కావలసిన సహాయ సహకారాలను విద్యార్థులకు యాజమాన్యం కల్పిస్తుందన్నారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ, విద్యార్థులు సాయి తేజను అభినందించారు.

# మంథని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ గా ఎస్. మనోహర్

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ గా ఎస్ మనోహర్ ను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. ఇంత క్రితం ఇక్కడ పనిచేసిన కమిషనర్ జి మల్లికార్జున స్వామిని హైదరాబాదులోని సి డి ఎం ఏ కార్యాలయానికి సరెండర్ చేసినట్లు పేర్కొన్నారు. కాగా మంథని మున్సిపల్ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు విరువర్తిస్తున్న ఎస్ మనోహర్ కు ఇన్చార్జి బాధ్యతలను అప్పగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

## - భద్రత కోసమే తనిఖీలు
## - సిఐ ప్రవీణ్ కుమార్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారి భద్రత కోసమే తనిఖీ లు నిర్వహిస్తున్నామని సిఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలం లోని బొంపల్లి పంచాయతీ పరిధి లోని మేరపల్లి లో కార్డెన్ సర్చ్, షీ టీం, మహిళల భద్రత , ఆన్లైన్ మోసాలపై, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. సరైన ధ్రువపత్రాలు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# జల్లారంలో పోషన్ మహాన్ క్యాంప్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం జల్లారం(సింగిరెడ్డి పల్లి) గ్రామంలో ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పోషన్ మహాన్ క్యాంప్ జరిగింది. అంగన్ వాడీ సెంటర్-1,2 లలో పిల్లలకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. పిల్లల ఎత్తు, బరువు, కొలతలు తీశారు. అందరు పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు గుర్తించారు. సామ్ మామ్ పిల్లలను గుర్తించడం జరిగింది. బాలామృతం గురించి వివరించి,అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ కొప్పుల అనిత, డా.సల్మా బేగం,హెల్త్ అస్సిటెంట్ ఏ.శోభ రాణి,అంగన్ వాడి టీచర్ జె.వరలక్ష్మి, సిహెచ్.సులోచన,ఆశా వర్కర్ కె.సునీత,వీబీ స్వర్ణ లత పాల్గొన్నారు.

# తాహసిల్దార్ వకీల్‌ను సన్మానించిన రేషన్ డీలర్లు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ తహసిల్దారుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎండి వకీల్ ను మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు తాండ్ర సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. తాహసిల్దార్ ఎండి వకీల్‌ను, డి టి గర్రేపల్లి శంకర్‌లను కలిసిన వారిలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు తాండ్ర సురేష్, ముదురుకోళ్ల సదానందం, రమణ బోయిన మహేష్, బుర్ర తిరుపతి, దాసి రాజేశం, గూళ్ల రాజు, పెనుగొండ లక్ష్మణ్, గణేష్ తదితరులు ఉన్నారు.

# కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్‌లో మంగళవారం రోజున జీఎం కార్యాలయంనందు కారుణ్య నియామకాల్లో భాగంగా చనిపోయిన/మెడికల్ ఇన్వాలిడేషన్ అయినటువంటి 7 గురు మాజీ ఉద్యోగుల వారసులకు అఫిషియేటింగ్ జీఎం ఏ.నెహ్రూ నియామక ప(త్రాలు అందజేశారు. ఉద్యోగ నియామక ప(త్రాల అందుకున్న వారిలో ఆర్జీ-2 ఏరియాలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేయడం జరిగింది.సింగరేణి సంస్థలో ఉద్యోగం అంటే కష్టంలో కూడుకున్నది దానిని యువ ఉద్యోగులు ఇష్టంతో చేయాలని, వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గైర్హాజర్ లేకుండా మంచి క్రమశిక్షణతో సీనియర్ ఉద్యోగుల సూచనలు అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని అఫిషియేటింగ్ జీఎం ఏ.నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డీజీఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డివైపిఎం వంశీధర్, పాల్గొన్నారు.

# అభం శుభం ఎరుగని అరేళ్ల చిన్నారిపై పిఈటి వికృత చేష్టలు

- కామారెడ్డిలోని జీవధాన్ పాఠశాలలో జరిగిన దాష్టికం
- పీఈటిని అరెస్టు చేయాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆగ్రహం
- డీఈఓ కు ఫిర్యాదు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్
- పోలీసుల భారీ బందోబస్తు
- పాఠశాల వద్ద తీవ్ర ఉద్రిక్తత - సీఐ చంద్రశేఖర్ రెడ్డికి గాయాలు



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జీవధాన్ హైస్కూల్లో నర్సరీ చదువుతున్న ఆరు సంవత్సరాల చిన్నారిపై పాఠశాల పీఈటి నాగరాజు వికృత చేష్ట చేసినట్లు పాప తల్లిదండ్రులకు తెలపడంతో పాప తల్లిదం డ్రులు వచ్చి పీఈటిని నిలదీశారు. అదే విదంగా పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. ఈ విష యం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు మంగళ వారం పాఠశాలకు వచ్చి పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్ ను నిలదీశారు. పాఠశాలపై సరియైన పర్యవేక్షణ లేకపోవడం వల్లనే పి ఈ టి నాగరాజు ఆరు సంవత్సరాల చిన్నారి బాలికపై వికృత చేష్టలకు పాల్పడినట్లు విద్యార్థి సంఘాలు నాయకులు ఆరోపించారు. పీఈటి నాగరాజును పాఠశాల నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గద్దం ఇందుప్రియ, మరి



కొంతమంది మున్సిపల్ కౌన్సిలర్తో వచ్చి పాఠ శాల ఎదుట ఆందోళన చేపట్టారు. ఆరు సంవత్స రాల చిన్నారి బాలికపై వికృత చేస్తున్న పాల్పడ్డ పిఈటిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి సంఘటన జరిగిందని పాఠశాల నుంచి ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ను తొలగించా లని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకు న్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు పెద్ద ఎత్తున తరలి రావడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థి తులు నెలకొన్నాయి. కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున పాఠశాలకు తరలివచ్చి బందోబస్తు నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహంతో పాఠశాలలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొ న్నాయి. రెండు గంటల పాటు కామారెడ్డి నిజాంసాగర్ రోడ్డు ట్రాఫిక్ జామ్ అయింది. మరోవైపు పాఠశాల ప్రిన్సిపల్ పిఈటిలను పై విద్యార్థుల తల్లిదండ్రులు దాడికి యత్నించారు . పీఈటి నాగరాజును వెంటనే అరెస్టు చేయాలి డిమాండ్ చేశారు. ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పాఠశాలలో వద్ద తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది తోపులాటలో కొందరికి స్వల్ప గాయా లయ్యాయి. ప్రస్తుతం పీఈటి నాగరాజును పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయంపై పాఠశాల యజమాన్యం పోలీస ులకు పీఈటి నాగరాజు పై ఫిర్యాదు చేయడంలో నిర్లక్ష్యం చేసినందుకు విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున పాఠశాలకు తరలివచ్చి ప్రిన్సి పాఠశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపాల్ ను నిలదీశారు. ఇంకా పాఠశాల వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొని ఉంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాఠశాలకు చేరుకొని ఆందోళన నిర్వహిస్తున్నారు.

**కామారెడ్డిలో ఉద్రిక్తత సీఐకి గాయాలు**

కామారెడ్డి లోని జీవదాన్ పాఠశాల వద్ద ఉద్రిక్తత పరిస్థితి యూకేజీ బాలికపై లైంగిక దాడికి పాల్ప డిన పీటి నాగరాజ్ పై చర్యలు తీసుకోవాలని చేపట్టిన ఆందోళనలో పోలీసులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆందోళనకారుల మధ్య ఘర్షణ చేసుకుంది ఈ ఘర్షణలో పట్టమ సిఐ చంద్ర శేఖర్ రెడ్డి, దేవునిపల్లి ఎస్ఐ రాజులకు గాయా లయ్యాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకురా వడానికి పోలీసులు లాటిలను దులిపించారు. దీంతో ఉద్రిక్తత సద్దుమణిగింది.

## ప్రహర్ష కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య మానకొండూర్**

మానకొండూర్ కేంద్రంలోని ఇటీవల మరణించిన కోండ్ర ప్రహర్ష కుటుం బాన్ని మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసాను ఇచ్చారు.ఎమ్మెల్యే వారి కుటుం బానికి 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పిల్లల భవిష్యత్తు కొరకు పిల్లలకి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ పరా మర్శలో డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్. జిల్లా అధికార ప్రతినిధి,జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ కొత్తకొండ శంకర్,జిల్లా కార్య దర్శి గసికంటి సంపత్, కాంగ్రెస్ బిసి సెల్ జిల్లా కార్యదర్శి జడల రమేష్, మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోండ్ర సురేష్,నాయకులు తాళ్లపల్లి నరేష్,ఎండి తాజుద్దీన్, ప్రేమ్,రాంబాబు తదితరులు ఉన్నారు.

## మహాత్మనగర్ను వణికిస్తున్న వానరాలు

**సూర్య తిమ్మాపూర్**




కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్లో రోజురోజుకు పెరుగు తున్న కోతుల బెడదతో ప్రజలు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు పాఠశాలకు వెళ్లే సమయంలో పిల్లల మీదకి అలాగే ద్విచక్ర వాహనంపై వెళుతుంటే వాహ నదారుల పైకి వస్తున్నాయని, ఇంట్లో కి వచ్చి ఆగం చేతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే అలాగే గ్రామ పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ వెన్నంపల్లి పాఠశాలలో స్వచ్ఛత సేవ కార్యక్రమం

**సూర్య సైదాపూర్**




స్వచ్ఛతాహి సేవ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం జెడ్ పి హెచ్ ఎస్ వెన్నంపల్లి విద్యార్థులచే స్వయంగా వంటలు తయారు చేయించడం జరిగింది. వివిధ రకాల వంటలు టమాట, పప్పు,ఆలు, చికెన్ సాంబార్ వంటలు వండి ఉత్సాహపరిచారు. ఈసందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కేతరి శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ, విద్యార్థులు తమ యొక్క ప్రతిభను అన్ని రంగాలలో చూపించి తల్లిదండ్రులకు తోడుగా ఉండాలని వచ్చినా అవకాశాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని సూచించినారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయ గోపాల్ సింగ్, వి ప్రవీణ్ కుమార్ ,ఎం. సత్య జయప్రద, విద్యార్థులు అమూల్య, పరిమిత, సహజ శ్రీ, సింధు, ప్రియా,పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి పాఠశాలల కబడ్డీ పోటీలు

**సూర్య హుజురాబాద్**



ఈనెల 23వ తేది సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రారంభమైన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం ముగిశాయి. మొదటి రోజు అండర్ - 14 వయస్సు బాల, బాలికలకు పోటీలు నిర్వహించగా, మంగళవారం అండర్ - 17 వయస్సు గల బాల బాలికలకు పోటీలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. శ్రీనివాస్ రెడ్డి, ఎస్జీఎఫ్ కార్యదర్శి, ఫిజికల్ డైరెక్టర్ సొల్లు సారయ్య, ప్రధానోపాధ్యాయులు అనురాధ, శోభారాణి, తిరుమల, శ్రీనివాస్, విడపు శ్రీనివాస్, వేణు, పిడి నర్సయ్య, శ్రీనివాస్, చిరుత శ్రీనివాస్, కాల్వ రేణుక, సత్యానందం, అనిల్ కుమార్, భాగ్యలక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలోని ప్రజా భవన్ కార్యాలయంలో మంగళవారం తిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల ఎమ్మార్వో విజయ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుదారపు శ్రీనివాస్ రావుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు పశువుల కాపరి మృతి

**సూర్య హుజురాబాద్ రూరల్**



మంగళవారం పిడుగుపాటుకు ఓ పశువుల కాపరి అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో చోటు చేసు కుంది. గ్రామస్తుల కథనం ప్రకారం పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన కంకణాల కృష్ణ కుమార్ (30) ఉదయం తనకు ఉన్న పశువులను మేత కోసం గ్రామ శివారులోకి తీసుకెళ్లగా మధ్యాహ్నం ఉరుములు, పిడుగులతో కూడిన వాన పడగా అదే సమయంలో ఓ పిడుగు కృష్ణకుమార్ వద్ద పడింది. దీంతో ఆయన తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి సమ్మయ్య గ్రామంలో సుంకరిగా పని చేస్తుండగా, కృష్ణ కుమార్కు భార్య మౌనికతో పాటు ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. ఈ విషయం గ్రామస్తులు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని సందర్శించి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కృష్ణకుమార్ మృతితో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## ప్రాథమిక వైద్య కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో రాష్ట్ర బృందం పరిశీలన

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రాన్ని మంగళ వారం నాడు రాష్ట్ర బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ సేవ ఎంపిక కోసం ప్రజలకు అందిస్తున్నటువంటి సేవలపై ప్రాథమిక వైద్య కేంద్రంలో కావాల్సిన మౌలిక సదుపాయాలపై రాష్ట్ర బృందం పరిశీలన చేపట్టారు. మండల ప్రజలకు ఇంక మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు గురించి రాష్ట్ర బృందాన్నికి వివరించినట్లు డాక్టర్ శ్రావణ్ పేర్కొన్నారు ఈ కార్య క్రమంలో రాష్ట్ర బృంద సభ్యులు డాక్టర్ వినయ్ సింగ్, రాష్ట్ర అబ్జర్వర్, జిల్లా బృందం వైద్య సిబ్బందిలున్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**సూర్య తిమ్మాపూర్**

నుస్తులపూర్ గ్రామానికి చెందిన మడిశెట్టి నరసయ్య తన మోటార్ సైకిల్ పై నుస్తులాపూర్ గ్రామమునకు వెళుతూ ఉండగా సోమవారం రాత్రి మహా త్మా నగర్లో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్ళిపోయింది. ప్రమాదంలో గాయపడ్డ అతనిని చికిత్స నిమిత్తం తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మంగ ళవారం మరణించాడు. మృతుని కుమారుడు మడిశెట్టి రాజేష్ ఇచ్చిన దర ఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ట్లు ఎల్ఎండి పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ తెలిపారు.

## ఇరిగేషన్ అధికారులు వాస్తవాలను తప్పుదోవ పట్టిస్తున్నారు

- దొంగ చాటున బ్రాహ్మణి కుంట చెరువు శిఖం సందర్శన
- కబ్జాదారులతో బ్రాహ్మణి కుంట చెరువు సందర్శన
- ఏఐఎఫ్బి బండారి శేఖర్



**సూర్య చొప్పదండి**

నీటిపారుదల శాఖ అధికారులు బ్రాహ్మణ కుంట చెరువు సందర్శన దొంగ చాటుగా చేశారని, కనీసం రెవిన్యూ వారికీ, మీడియాకు సమాచారం ఇవ్వకుండా చేశారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శేఖరు ఆరోపించారు.చొప్పదండి బ్రహ్మణికుంటను సందర్శించిన నీటిపా రుదల శాఖ అధికారులు బ్రాహ్మణ కుంట కబ్జాలు చేసుకోవడానికి ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ చెరువు శిఖంలోనే నిర్ణయించి రెవెన్యూ అధికారులకు తప్పు నివేదికలు ఇచ్చారని విమర్శించారు.మంగళవారం పరిశీలనకు వచ్చి మళ్లీ అదే తప్పు పని చేస్తున్నారని అన్నారు.బ్రాహ్మణ కుంటలో కబ్జా చేసిన వారితో సందర్శన చేయడమేమిటని, రెవెన్యూ అధికారులకు, కనీసం మీడి యాకు ఎవ్వరికి సమాచారం ఇవ్వకుండా దొంగ చాటున వచ్చి సందర్శన చేయడం సిగ్గు చెటని విమర్శించారు.

## అకాల వర్షంతో అపార నష్టం

**సూర్య వీణవంక**



అకాల వర్షాలతో వీణవంక మండల ంలో అపార నష్టాన్ని తెచ్చిపెట్టడంతో పాటు కన్నీటిని మిగిల్చింది. మంగళ వారం కురిసిన వర్షానికి, భారీ ఈదు రుగాలులతో పంట మొత్తం నేలమట్టం అయింది. వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన కాంతాలా శ్రీనివాస్ రెడ్డి మూడు ఎకరాల పొలం పూర్తిగా నేలమట్టం కావడం జరిగింది. దీంతో పంట చేతికచ్చే సమయంలో ఇలా పంట నేలకొరగడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకొని పంట నష్టాన్ని భర్తీ చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## బిజెపి కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త ధ్యానబోయిన రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెంద డంతో మంగళవారం రోజున బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి మహేష్ నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. తన వంతు ఆర్థిక సహాయంగా రూ. 2500లను కుటుంబానికి అందజేశారు. వీరి వెంట నాయకులు సర్వోత్తమ్ భాస్కర్ సత్యనారాయణ తోట్ల మల్లేష్ యాదవ్ రాజు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలి -సెప్టెంబర్ 25 న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయండి

- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని, 25 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. కార్మికులకు చాలాకాలంగా పెండింగ్ లోఉన్న పీఎఫ్, ఈఎస్ఐ సమస్యలను పరిష్కరించి,పిఆర్సి బకాయిలను అందించాలనే పలు డిమాండ్లతో మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ను కలిసి కార్మికులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రం అశోక్ లు మాట్లాడుతూ పట్టణాలను పచ్చదనం,పరిశుభ్రంగా ఉంచడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా నిత్యం చెత్తాచెదారం,మురుగులో అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి



స్తుందని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా కూడా కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని మండిపడ్డారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో స్థానికంగా అనేక సమస్యలతో కార్మికులు కొట్టుమిట్టాడుతున్నారని, సమస్యలు పరిష్కరించాలని అనేక సార్లు సంబంధిత అధికారులను, పాలకవర్గాన్ని కలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మున్సిపల్ పాలకవర్గానికి కార్మికులతో పని చేయించుకోవడంపై ఉన్న శ్రద్ధ కార్మికుల సమస్యలు పరిష్కారంపై ఎందుకు ఉండడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 25 బుధవారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు వెల్లడించారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే అక్టోబర్ 8న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్లలో పనిచేస్తున్న కార్మికులందరూ బుధవారం ఉదయం 10 గంటల వరకే పనులు ముగించుకుని కలెక్టర్ ఆఫీస్ వద్దకు వచ్చి ధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుల్తాన్ నర్సయ్య నాయకులు రాజయ్య, దేవయ్య , శ్రీనివాస్, బాలయ్య, లక్ష్మి మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ సంబరాలు

- డిగ్రీ కళాశాల విద్యార్థుల ర్యాలీ - కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి ప్రారంభించారు. కళాశాలకు చెందిన ఎన్ ఎస్ ఎస్ పి ఓ పాక.ధర్మపురి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు చేత ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు రక్తదానం-మహాదానం, సమాజ సేవే ఎన్ ఎస్ ఎస్ లక్ష్యం, మూఢనమ్మకాలు నిర్మూలిద్దాం, పచ్చదనం పరిశుభ్రత, వంటి ప్లకార్డులతో, ఉత్సాహంగా ర్యాలిని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం యొక్క ఆవిర్భావం దేశం ఆవశ్యకత గురించి వివరించారు.



విద్యార్థులంతా ఎన్ఎస్ఎస్ లో రిజిస్టర్ చేసుకొని ఎన్ ఎస్ ఎస్ యొక్క కార్యకలాపాలలో పాల్గొనడం వలన వ్యక్తిత్వ వికాసం నాయకత్వ లక్షణాల పెంపుదల సమాజం పట్ల అవగాహన భవిష్యత్తులో మంచి స్థిరత్వం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. పలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బిజెడ్ సి ఫైనల్ ఇయర్ చదువుతున్న అమ్మాయి సి హెచ్.సాగరిక ఎన్ఎస్ఎస్ పై రాసిన తన కవితను చదివి వినిపించడం జరిగింది.

**- మా అనాధ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ**

గంభీరావుపేట మండల కేంద్రంలో ఉన్న మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమం లోకి వెళ్లి అక్కడ ఉన్న వృద్ధులను పరామర్శించి, వారి బాగోగులను తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్ వి.వాణి,డాక్టర్ వై ఆంజనేయులు డాక్టర్ కే శ్రావణ్ డాక్టర్ ఆది విష్ణు సుచరణ్ కృష్ణ ప్రసాద్ మహేష్ శైలజ భార్గవి దీపిక శ్రీనివాస్ రాములు జగన్నాథం అధ్యాపక అధ్యాపకేతరబృందం, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసుల పరిష్కారానికి న్యాయవాదులు చొరవ చూపాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**




న్యాయస్థానాల్లో ఉన్న కేసుల పరిష్కారానికి న్యాయవాదులు చొరవ చూపాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్ ప్రేమలత ఆదేశాల మేరకు మంగళవారం ఆమె న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాధిక జైస్వాల్ మాట్లాడుతూ కక్షిదారులకు సత్వర న్యాయం అందేందుకు న్యాయవాదుల కృషి చేయాలన్నారు. న్యాయస్థానాల్లో పేరుకుపోయిన కేసులను తగ్గించాలంటే న్యాయవాదుల సహకారం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి సంజీవరెడ్డి, కార్యదర్శి టి వెంకటితో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

## బి ఎల్ ఓలకు అవగాహన

**సూర్య ఎడపల్లి**



ఎడపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కే.దాన్వాల్ మంగళవారం బి ఎల్ ఓలకు ఇంటింటి సర్వే పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్వోలు ఇప్పటివరకు 90% ఇంటిని సర్వే చేపట్టినట్లు తెలిపారు. రెండు రోజుల్లో 100% పూర్తిచేసి ఫామ్ సిక్స్, సిక్స్ ఏ,సెవెన్ ఫామ్ పై అవగాహన కల్పించి, పలు సూచనలు, సలహాలు బిఎల్ఓ లకు తెలియజేశారు.

## నూతన ఎస్ఐకి సన్మానం

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జలగం శివకుమార్ ను బిఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి చిట్టంపల్లి బిక్షపతి నాయకులు మెండే సుమన్ యాదవ్, బండ రమేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అర్హులందరికీ న్యాయం

**సూర్య గంభీరావుపేట**



ఎన్నికలలో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అర్హులందరికీ న్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. మంగళవారం రోజున శ్రీగాధ గ్రామపంచాయతీ ఆవరణలో ఎల్ పి జీ సిలిండర్ ల సబ్సిడీ మంజూరి సమాచార పత్రాలను లబ్దిదారులకు పర్శ హన్మాండ్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, జీరో కరంట్ బిల్, 500 రూపాయలకే ఎల్ పీ జీ సిలిండర్, రైతు రుణమాఫి అమలు చేసిందని అక్టోబర్లో కొత్త రేషన్ కార్డ్స్, ఇంది రమ్మ ఇండ్లు మంజూరి ప్రారంభం అవుతున్నాయని అన్నారు. అన్ని ప్రభుత్వ పథకాలలో అర్హులందరికీ న్యాయం జరుగుతదని ఎవరు కూడా చెందా వద్దని ఇదీ ప్రజా పాలన ప్రభుత్వమని పర్శ హన్మాండ్లు అన్నారు. ఈ కార్యక్రమంలో బందెరాజు, రవీందర్ రావు, కాశి, యాదగౌడ్, రంగా రావు, తిరుపతి రావు ,రాణి, చంద్రకళ, స్వామి,రాంచందర్ రావు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల బస్ పాస్ స్పెషల్ క్యాంప్ మేళా

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో దివ్యాంగులకు బస్ పాస్ ల జారీ మేళా నిర్వహించనున్నట్లు సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం సిరిసిల్ల కొత్త బస్టాండ్ లోని బస్ పాస్ కౌంటర్ లో సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని తెలిపారు.సదరం సర్టిఫికెట్ లో లోకో మోటర్/ఆర్థో 40 శాతం మించి ఉండాలి, వినికిడి, దృష్టిలోపం ఉన్నవారికి 100% ఉండాలి, మెంటల్ రిటార్డేషన్ ఉన్న వారి ఐక్యూ 69 శాతం కంటే తక్కువ ఉండాలని తెలిపినారు.కావున దివ్యాంగులు ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఐడి కార్డ్ సర్వీస్ ఛార్జ్ కొరకు RS:50/- యాభై రూపాయలు తీసుకొని సిరిసిల్ల కొత్త బస్టాండ్లో నిర్వహించు దివ్యాంగుల బస్ పాస్ స్పెషల్ క్యాంప్ మేళా నందు PHC బస్ పాస్ లను పొందాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

## పంటపొలాల్లో అడవి పందుల స్వైర విహారం

**సూర్య కోనరావుపేట**



అటవీ శివారు ప్రాంతాల్లో ఉన్న పంట పొలాలపై అడవి పందులు స్వైర విహా రం చేయడంతో పంటలు ధ్వంసమై రైతులు తీవ్ర నష్టంతో విలవిలలాడు తున్నారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని సత్యనారాయణ పల్లె అటవీ శివారు ప్రాంతంలో వరి, పత్తి పంటలపై అడవి పందుల గుంపులు గుంపులుగా వచ్చి దాడులు చేస్తున్నాయి. ఆరు కాలం కష్టపడి పండించిన పంటలు చేతికందే సమయా నికి పందుల పాలు కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పంటలను రక్షించుకునేందుకు రైతులు రాత్రిపూట గస్తీ కాస్తున్న పందుల బెడద తప్పడం లేదని వాపోతున్నారు. ధర్మారం గ్రామానికి చెందిన బొడ్డు శంకర్ అనే రైతుకు చెందిన పంట పొలంలో పందులు కలియ తిరగడంతో సుమారు 20 గుంటల పొలం పూర్తిగా ధ్వంసం అయ్యింది. అలాగే బొడ్డు ప్రభాకర్ పత్తి పంట కాయ దశలో ఉండగా పందులు దాడిలో పత్తి పంట,నక్క హరీష్ కు చెందిన వరి పొలం ధ్వంసమయ్యాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందని వాపోతున్నారు. అటవీ శాఖ అధికారులు అడవి పందుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఈనెల 30న హుండీ లెక్కింపు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ దేవాదాయ పరిధిలోగల వివిధ దేవాలయాల హుండీ లెక్కింపు ఈనెల 30 సోమవారం రోజున చేపట్టనున్నారు. ఆరోజు ఉదయం 9:30 నిమిషాలకు పోచమ్మ దేవాలయం, 11 గంటల ముప్పై నిమిషాలకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము, మధ్యాహ్నము ఒంటిగంటకు శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయం,మధ్యాహ్నం రెండు గంటల 30నిమిషాలకు శ్రీ శివ సాయి బాబా దేవాలయాల హుండీ లెక్కిస్తారు.హుండీ లెక్కింపులో పాల్గొనేవారు సమయానుకూలంగా హాజరు కావాలని ఆలయ ఈవో మారుతీ రావు తెలిపారు.

# వచ్చే నెల 9న సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ చెల్లింపు

**- ఈ నెల జీతంతో పండుగ అడ్వాన్స్- ఒక్కొక్కరికి రూ.25 వేలు**

**- కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లింపు పై తక్షణమే విధివిధానాలు ఖరారు**

**- అధికారులను ఆదేశించిన సంస్థ సీఎండీ ఎన్. బలరాం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇటీవల ప్రకటించిన 33 శాతం లాభాల వాటా బోనస్ ను వచ్చే నెల 9వ తేదీన చెల్లించేందుకు యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.. అమెరికా నుంచి వీసీ ద్వారా సంస్థ సీఎండీ ఎన్.బలరాం మంగళవారం ఉదయం సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు , మంత్రివర్గ సభ్యులు, సింగరేణి సంస్థ 2023- 24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాల్లో 33 శాతాన్ని అనగా 796 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. సింగరేణి చరిత్ర లో ఇది అత్యధికం కావడం విశేషం.సంస్థలో పనిచేస్తున్న సుమారు 42 వేల మంది అధికారులు, కార్మికులకు ఈ లాభాల వాటాను పంపిణీ చేయనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో తాము పని చేసిన పని దినాల సంఖ్య ను పరిగణనలోకి తీసుకొని లాభాల వాటా బోనస్ చెల్లిస్తారు. సగటున ఒక్కొక్కరు సుమారు లక్షా తొంభై వేల రూపాయల చొప్పున లాభాల వాటా బోనస్ ను పొందే అవకాశం ఉంది.

**తొలిసారిగా కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా...**

సింగరేణి లో పనిచేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా విధి విధానాలను రూపొందించాలని సీఎండీ ఎన్.బలరాం ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థిక సంవత్సరంలో వివిధ కాంట్రాక్టర్ల వద్ద పనిచేసిన వారి వివరాలు, వారి సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పండుగకు ముందే వారికి కూడా బోనస్ చెల్లింపు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.

**ఈ నెల జీతంతో పండుగ అడ్వాన్స్**




ఒక్కొక్కరికి రూ.25 వేలు లాభాల వాటా బోనస్ తో పాటు సింగరేణి సంస్థ ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా దసరా పండుగ అడ్వాన్స్ ను సింగరేణి ఉద్యోగులకు చెల్లించాలని సీఎండీ ఆదేశించారు. ఒక్కొక్కరికి 25 వేల రూపాయల పండుగ అడ్వాన్స్ ను చెల్లించనున్నారు. దీని కోసం సంస్థ 95 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. సెప్టెంబర్ నెల జీతాలతో పాటే ఈ పండుగ అడ్వాన్స్ సొమ్మును కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.

**లాభాల వాటా బోనస్... పండుగ అడ్వాన్స్ చెల్లింపుకు రంగం సిద్ధం:-**

లాభాల వాటా బోనస్ మరియు పండుగ అడ్వాన్సులు కలిపి దాదాపు 900 కోట్ల రూపాయలను సింగరేణి ఉద్యోగులకు చెల్లించనున్న నేపథ్యంలో సింగరేణి సిబ్బంది వ్యవహారాలు, ఆర్థిక విభాగాలు తగు ఏర్పాట్లు చేయాలని సీఎండీ ఆదేశాలు జారీ చేశారు.

# వీధి కుక్కలు, కోతులతో జాగ్రత్తగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




వీధి కుక్కలు, కోతులతో జాగ్రత్తగా ఉండాలని,అవి వెంటపడితే పారిపోకుండా ఉండి ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని పశు వైద్యశాలలో వివిధ శాఖల అధికారులు, పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. కుక్కలు, కోతుల గుంపు కనిపిస్తే పరిగెత్తకుండా నెమ్మదిగా నడవాలన్నారు. వాటికి కనిపించేలా ఆహార ప్యాకెట్లు తీసుకెళ్ల వద్దన్నారు. వీధి కుక్కలతో సన్నిహితంగా ఉండకుండా దూరంగా ఉండాలని, ఆహారం తింటున్న లేదా నిద్రపోతున్న కుక్కలకు భంగం కలిగించొద్దని, కుక్కలపై రాళ్లు, వస్తువులు వేయొద్దని.. అన్నారు.పిల్లలతో ఉన్న కుక్క దగ్గరికి వెల్లకూడదని.. ఆహార పదార్థాలను రోడ్డుపై వేయొద్దని తెలిపారు.ఒకవేళ కుక్క కరిస్తే సబ్బుతో గాయాన్ని కడిగి వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు .చికెన్, మటన్ వ్యర్థాలను రోడ్లపై, కుక్కలకు వేయొద్దని అన్నారు.అవి దాడి చేస్తే ఎలా కాపాడుకోవాలో విద్యార్థులకు వివరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చిన్నారులను ఒంటరిగా వదలకూడదని తల్లిదండ్రులను కోరారు . మరోవైపు కుక్కల నియంత్రణలో భాగంగా స్టెరిలైజషన్, వ్యాక్సినేషన్ ప్రక్రియలు వేగవంతం చేస్తున్నాం.అని అన్నారు .కుక్కల నియంత్రణలో ప్రజలు సహకరించాలని.. చిన్నారులను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. వీధి కుక్కలతో సమస్యలుంటే వెంటనే సంబంధించిన అధికా రులకు సమాచారం అందిచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాస్, కరీంనగర్ రూరల్, కొత్తపెల్లి మండలాల హెచ్ఎంలు ఏకో క్లబ్ మెంబెర్స్ , పలు పాఠశాలల విద్యార్థులు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఇళ్ల స్థలాల సమస్యలపై అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల జర్నలిస్టు ఇళ్ల స్థలాల సమస్యలపై అదనపు కలెక్టర్ కు జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు స్థలాలపై హైకోర్టు స్టే విధించిందంటూ జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన విషయంపై అధికారులు తగిన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇండ్ల స్థలాలు పొందిన విలేకరుల కుటుంబాలు తీవ్ర ఆందోళనచెందుతున్నాయి. ఈ నేపథ్యంలో గౌరవ హైకోర్టు జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు స్టే ఆర్డర్ కు సంబంధించిన కాపీలు పంపించారని ప్రచారం జరుగుతుంది. కానీ హైకోర్టు వెబ్సైట్లో,రెవెన్యూ అధికారుల కార్యాలయాల్లో సంప్రదించినప్పుడు అలాంటి స్టే ఆర్డర్ సమాచారమేది లేదని తెలిసింది. ఈ నేపథ్యంలో స్టే అనేది అవాస్తవమైతే గౌరవ హైకోర్టు పేరుతో వస్తున్న ఈ వార్తలపై జిల్లా మెజిస్ట్రేట్గా చట్టపరమైన చర్యలు తీసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# డైరెక్టర్(ఈఅండ్ఏం) పదవీకాలం పెంపు



**సూర్య, సెంటినరీకాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే డైరెక్టర్(ఈఅండ్ఏం)డి. సత్యనారాయణ రావు పదవి కాలం పెంచుతూ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ఉత్తర్వులను జారీ చేశారు. డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు పదవికాలం ను 31.08.2025 కు పెంచుతూ ఉత్తర్వులను జారీ చేశారు.



# మైనార్టీ విద్యా సంస్థల్లో ఫ్యాకల్టీ పోస్టులకు ఇంటర్వ్యూలు

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహణ**

**-8 పోస్టులకు 32 మంది హాజరు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మైనార్టీ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న ఫ్యాకల్టీ పోస్టులకు ఔట్ సోర్సింగ్, గెస్ట్ ఫ్యాకల్టీ పద్ధతిలో భర్తీ చేసేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇంటర్వ్యూలు నిర్వహించారు. జిల్లాలోని ఆయా మైనార్టీ విద్యా సంస్థల్లో జూనియర్ లెక్చరర్ ఇంగ్లీష్, పీజీటీ మ్యాథ్స్, టీజీటీ మ్యాథ్స్, టీజీటీ సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జూలజీ పోస్టులకు కోసం దరఖాస్తులు ఆహ్వానించారు. ఒక్కో పోస్టుకు మెరిట్ ప్రకారం ఆరుగురు అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలిచారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన ఆర్ ఎల్ సీ రాజేందర్, డిస్ట్రిక్ట్ ఇంచార్జి మైనార్టీ ఆఫీసర్ రాధాభాయ్, ఓఎస్ డీ సర్వర్ మియా, ప్రిన్సిపాళ్లు లక్ష్మీనారాయణ, ఫాతిమా అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. మొత్తం 48 మందిని ఇంటర్వ్యూలకు ఆహ్వానించగా, 32 మంది హాజరుకాగా 16 మంది గైర్హాజరయ్యారు.



# డబుల్ బెడ్ రూం ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూకపల్లి లో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలలో 32.36 కోట్లతో జరుగుతున్న పనులు డ్రైనేజి, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, పైపు లైన్ పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి వెంట ఈ.ఈ పి.ఆర్. రెహమాన్, శేఖర్ రెడ్డి, డిఈ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# 21 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**సూర్య సైదాపూర్**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని జాగిరిపల్లి గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున ఎస్సై తిరుపతి హెడ్ కానిస్టేబుల్ చంద్రయ్య, పిసి చట్ల అంజనేయులు సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా శంకరపట్నం మండలం వంకాయగుడెం గ్రామానికి చెందిన చిన్న బత్తుల రాజయ్య అక్రమంగా ఓ ఇంట్లో నిల్వ చేసిన 16 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని , అలాగే మరో వ్యక్తి బోమ్మల రామారం బోనగిరి గ్రామానికి చెందిన హేరావత్ మోతిలాల్ వద్ద 5 క్వింటాళ్ల పట్టుకోని ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# టిబిజికెఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణికి సంస్థకు 2023/24 ఆర్థిక సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రాతినిధ్య, గుర్తింపు సంఘాల మోసపూరిత లాభాల ప్రకటనపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. సింగరేణి కార్మికులు మలిదశ ఉద్యమంలో దక్షిణ భారతదేశాన్ని చీకటిమయం చేసి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధించుకున్న విషయం అందరికీ తెలిసిందేనని, సింగరేణి లో పనిచేస్తున్న కార్మికులు దిన దిన గండం నూరేళ్లు ఆయుష్షుగా బతుకు వెళ్లదీస్తూ రక్తాన్ని చెమటగా మార్చి బొగ్గును ఉత్పత్తి చేస్తారని, గనిలో ప్రమాదం జరిగినప్పుడు బండ కింద చనిపోయిన శవాలను ముక్కలుగా



ఏరుకొని దహన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా శవం కూడా దొరకనటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తూ కంపెనీని అభివృద్ధిలో నడవడానికి ఉత్పత్తి చేస్తూ లాభాలు సాధిస్తుంటే ఈ లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమాల కొరకు మరియు గత సంవత్సరం సాధించిన లాభాల్లో సగం లాభాలను మాయం చేసే విధంగా చూస్తోందన్నారు. సగం లాభాలకే 33 శాతం కార్మికులకు ఇచ్చే విధంగా ప్రకటన ఇవ్వడం దుర్మార్గమైన చర్య రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఈ దుర్మార్గపు చర్యను సింగరేణిలోని ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి, అదే విధంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతండడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణిలో ప్రాతినిధ్య, గుర్తింపు సంఘాలు కార్మికులకు పూర్తిస్థాయి లాభాలలో అనగా 4701 కోట్ల రూపాయల నుంచి 33 శాతం లాభాల వాటా ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుమార్ యాదవ్, శ్రీనివాస్, యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, ఇసంపెల్లి రమేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, వివి గౌడ్, శ్రీకాంతరావు, అల్లం తిరుపతి, ఫిట్ సెక్రటరీలు దాసరి మల్లేష్, దేవరకొండ తిరుపతి,సందీప్,సురేష్, వెంకటేష్, మహేష్,సైండ్ల సత్యనారాయణ, మాలోతు రమేష్, అంబాల కొమురయ్య, శ్రీనివాస్, సంతోష్, చంద్రశేఖర్, గండి శ్రీనివాస్, ప్రమోద్, రామయ్య, వాసాల కనకయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి కళోత్సవ పోటీలు

**- కళా ప్రావీణ్యం లేని వారు జడ్జీలు**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల స్థాయి కళోత్సవ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నందు మంగళవారం రోజున జరిగాయి.నృత్యం, చిత్రలేఖనం,కాగితాలతో బొమ్మలు తయారీ తదితర పోటీలు నిర్వహించారు. కాగ జిల్లాస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు నృత్యంనందు గుమ్మడి అక్షర, గ్రూప్ డ్యాన్స్ నందు రసజ్ఞ గ్రూప్, కస్తూరిబా విద్యాలయంకు చెందిన హరిత గ్రూప్, మూకాబినయంనందు రిషిత,బొమ్మల తయారీ నందు శ్రావణి,చిత్రలేఖనం నందు ఉన్నత పాఠశాల బాలురుకు చెందిన ఈగల కౌసల్య,రాకేష్,యం హంపి తదితరులు ఎంపికైనట్లు ఇంచార్జ్ సతీష్ పత్రికా ప్రకటనలో తెలిపారు.ఎంపికైన విద్యార్థులు ఈ నెల 26న జగిత్యాలలోని టీచర్స్ భవన్‌లో పాల్గొనాలని కళా ఉత్సవాలు ఇంచార్జ్ సతీష్ పేర్కొన్నారు.కాగ మండల స్థాయిలో జరిగే ఇట్టి కళా ఉత్సవాలకు జడ్జిలుగా కళా ప్రావీణ్యం ఉన్న కళాకారులను,ఉపాధ్యాయులను వ్యవహరించే విధంగా చూడాల్సిన మండల అధికారులు,తమ ఇష్టారాజ్యంగా ప్రవర్తించి కళా ప్రావీణ్యం ఉన్న విద్యార్థులకు అన్యాయం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ కార్యక్రమంలో మండలస్థాయి కళోత్సవాల ఇంచార్జీ అక్కెనపెల్లి సతీష్,నోడల్ అధికారి.శ్రీపతి రాఘవులు, ఉపాధ్యాయులు పొన్నం రమేష్,చెరుకు మహేశ్వర శర్మ,కన్నవేణి మల్లారెడ్డి,రవీందర్ పాల్గొన్నారు.

## గీత కార్మికులకు సభ్యత్వం అతి ముఖ్యమైనది

**సూర్య - మానకొండూర్**

మనకు మానకొండూరు మండలం గట్టుదుద్దేనపల్లి గ్రామంలో గీతా కార్మికుల నూతన సభ్యత్వం కొరకు ఎక్సైజ్ తిమ్మాపూర్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో గీత కార్మికులు సభ్యత్వం కొరకు తాటి చెట్టు ఎక్కడం పై పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గీత కార్మికులకు సభ్యత్వం అతి ముఖ్యమైనదని అన్నారు.తాటి చెట్టు ఎక్కే ప్రతి గీత కార్మికుడు తప్పనిసరిగా గుర్తింపు కార్డు సభ్యత్వం కలిగి ఉండాలని వారు తెలిపారు. నూతనంగా తాడిచెట్లు ఎక్కుతున్న కల్లు గీత కార్మికులకు పాత గీత కార్మికులకు తప్పనిసరిగా సేఫ్టీ మొకులు అవసరమని అన్నారు. ఈ సేఫ్టీ మొకుల ద్వారా ప్రతి కుటుంబానికి నమ్మకం ధైర్యం ఉంటుందని అన్నారు. సభ్యత్వం గుర్తింపు కార్డు ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు మట్టి పోశాలు, ఉపాధ్యక్షులు గట్టు మచ్చయ్య, మడ్డి తిరుపతి,మడ్డి నాగయ్య, గట్టు అశోక్, గీత కార్మిక ఎక్సైజ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.



## అడ్రియాల గనిలో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ అడ్రియాల గనిలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు అన్నారు. అడ్రియాల గనిలో ఫిట్ సెక్రటరీ గంగాధర్ ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ గేట్ మీటింగ్ కి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, వైస్ ప్రెసిడెంట్ కే.సమ్మయ్యలు మాట్లాడుతూ అడ్రియాల గనిలో ప్రాజెక్ట్ అలవెన్స్ సాధించుతామని, సెప్టెంబర్ ప్రమోషన్ పాలసీని యాక్టింగ్ చేసే వారికి ఇప్పిస్తామని, లాభాల వాటా విషయంలో కొన్ని సంఘాలు అసత్య, అవాస్తవాలు కల్పిస్తూ కార్మికుల్లో గందరగోళం సృష్టించి ఉనికిని చాటుకో వాలని ప్రయత్నంలో ఏఐటియుసి ని బదనాం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికుల జీతం నుండి కాకుండా వరద సహాయం మేనేజ్మెంట్ కోట నుండి ఇప్పించడం అసంఘటిత కార్మిక వర్గానికి 5000 రూపాయలు ఇప్పించడం వారికి కార్మికులకు లాభాల వాటా 33 శాతం ఇప్పించడంలో ఏఐటియుసి విజయం సాధించి కార్మికుల పక్షాన పనిచేసే యూనియన్ అని అన్నారు. ఓర్వలేని కొన్ని సంఘాలు జీర్ణించుకోలేకపోతు న్నాయని, దీనిని కార్మిక వర్గం అర్థం చేసుకుని చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ కుమారస్వామి, రమేష్, సేఫ్టీ కమిటీ మరియు మైన్స్ కమిటీ మరియు ఏఎల్పి డెలిగేట్స్ అందరూ పాల్గొన్నారు.

## చట్ట పరిధిలో ప్రశాంతమైన జీవితం

**సూర్య, హుజురాబాద్**



చట్ట పరిధిలో మెదులుతేనే ప్రశాంతమైన జీవితం గడపవచ్చునని మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు వ్యక్తిత్వ వికాస నిపుణులు, ప్రజాకవి, రచయిత నాగుల సత్యం గౌడ్ అన్నారు. హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, బొకేను అందజేసి, పట్టుశాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ వ్యవస్థ, ఫ్రెండ్లీ పోలీస్ ఏర్పర్చి, ప్రజలకు చేరువై, వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, శాంతిభద్రతల విషయంలో పోలీస్ పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. పోలీస్ వృత్తినే దైవంగా నమ్మి, తమ వృత్తి ధర్మాన్ని సంపూర్ణంగా నిర్వర్తిస్తూ, వారి కర్తవ్య నిర్వహణలో తమ వంతు పాత్రను సంపూర్ణంగా పోషిస్తూ, సమాజంలో శాంతి భద్రతలు కాపాడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు ధన కాంక్షను వీడి నిజాయితీగా మెదులుతూ, నిత్యజీవితంలో నిత్యం నిస్వార్థంగా జీవించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, మాల మహానాడు కరీంనగర్ ఇంచార్జీ వర్కర్ తోగురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సమీక్ష సమావేశం

**- జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అంగన్వాడి సూపర్వైజర్లు సిడిపివోలు నిరంతరం అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలు సక్రమంగా అమలయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఐసిడిఎస్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో మహిళా అబివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.మహిళ అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పర్యవేక్షణతో కూడిన అనుబంధ ఆహార కార్యక్రమముపై ఐసీడీఎస్ సిబ్బందికి, మెడికల్ ఆఫీసర్ లకి శిక్షణ కార్యక్రమము జరిగింది. అనంతరం మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సిబ్బందితో లోప పోషణ ఉన్న పిల్లల పై అంగన్ వాడి సేవల పై రివ్యు చేశారు.సూపర్ వైజర్‌లు అంగన్ వాడి కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయి సందర్శనలు చేసి సేవలు ఏవిధంగా అందుతున్నయో చూడాలని ఆదేశించారు.పిల్లల ఎత్తు, బరువులు తప్పుగా నమోదు చేయవద్దని అన్నారు. పిల్లలకు అన్ని సేవలు అందేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి.నరేష్, సిడిపిఓలు, పోషణ అభియాన్, ఐసిపిఎస్, సఖి సిబ్బంది మహిళా శక్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి హెూమ్స్ కాలని సమస్యలు పరిష్కరిస్తా

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కొత్తపల్లి**



మల్కాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీహెూమ్స్ కాలనిలోని నూట ఇరవై ఇండ్లకు మురికి కాలువ సమస్య ఉందని వరద నీళ్ళు బయటకు వెళ్లక ఇబ్బందులు పడుతున్నామని సుడా చైర్మన్ ను సుడా కార్యాలయంలో కలిసి సోమవారం వినతి పత్రం ఇచ్చారు.మంగళ వారం ఉదయం సుడా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. మల్కాపూర్ మెయిన్ రోడ్డులో మురికి కాలువలు లేకపోవడం వల్ల నీళ్ళు ఎక్కడికక్కడ నిలిచి పోతున్నాయని ఆ సమస్య పరిష్కరిస్తే మిగితా సమస్యలు పరిష్కారమవుతాయని సాధ్యమైనంత తొందరలో సమస్యలు పరిష్కరిస్తామని నరేందర్ రెడ్డి కాలని వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సుడా డిఈ రాజేంద్రప్రసాద్,ఏఈ రమేష్,మల్కాపూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్,కాలనీ వాసులు బుర్ర శరత్ కుమార్, వాసంతి,శ్రీలత జితేందర్, రామకృష్ణ ,అనిల్ శ్రీనివాస్,శరత్ కుమార్, కాంతారావు,ఊరడి లత, హస్త పురం తిరుమల,రజిత రెడ్డి,శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అల్వా ల భరత్,లింగంపల్లి లక్ష్మణ్,మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సన వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**




ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.నిర్మల అధ్వర్యంలో ఘనంగా 55 వ ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు శాతవాహన యూనివర్సిటీలో శ్రమదానం చేసి, ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే శాతవాహన విశ్వ విద్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో యూనిట్-1 ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొని స్వచ్ఛభారత్ నిర్వహించి పిచ్చి మొక్కలు ,గడ్డిని, ప్లాస్టిక్ కవర్లను తొలగించి ర్యాలీ నిర్వహించారు. వీరిని యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. మనోహర్ అభినందించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో విలువలు మరియు క్రమశిక్షణ పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు .

## అక్రమ కేసులపై పోలీసులతో గ్రామస్తుల వాగ్వాదం

**సూర్య, కథలాపూర్**

మా గ్రామస్తులపై అటవీశాఖ అధికారులు అక్రమంగా కేసులు నమోదు చేశారని ఇప్పపల్లి గ్రామస్తులు డి ఎస్పీ ఉమ మహేశ్వర రావుతో మంగళ వారం వాగ్వాదం కు దిగారు. మండలంలోని ఇప్పపల్లి గ్రామ పరిదిలోని అడవిని ధ్వంసం చేశామని 10 మందిపై అక్రమంగా పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయడంతో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కేసులు నమోదు అయిన వారు పోలీస్ స్టేషన్‌కు రావాలని పిలవగా, పోలీసులే మా గ్రామానికి రావాలని పట్టుబట్టడం తో మెట్పల్లి డిఎస్పీ, కోరుట్ల, మేడిపల్లి ఎస్సైలు శ్రీకాంత్, శ్యాం రాజ్ లు సిబ్బందితో హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ పోతారం గ్రామానికీ చెందిన కొంత మంది సుమారు 300 ఎకరాల్లో అటవీ సంపదను ధ్వంసం చేసిన పట్టించుకోవడం లేదని, వారిపై కాకుండా మాపై కేసులు ఎలా పెడతారని ప్రశ్నించారు. దానితో డిఎస్పీ మాట్లాడుతూ కేసు నమోదు అయిన పది మంది, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు బుదవారం మండల పోలీస్ స్టేషన్ కు రావాలని అన్నారు.

# శాతవాహనలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




జాతీయ సేవా పథకం సెల్ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలో భాగంగా కరీంనగర్ లోని అన్ని కళాశాలల వాలంటీర్లు యూనివర్సిటీ ఆవరణలో స్వచ్ఛభారత్ చేసి 'సింగిల్ యూస్ ప్లాస్టిక్' ని సేకరించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో ఆవిర్భావ వేడుకలను ముఖ్య అతిథి రిజిస్టర్ ఆచార్య యం. వరప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ దేశ సేవలో ముందు ఉండేదే జాతీయ సేవా పథక సేవకులని వీరు జాతి పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలని యువతతో సాధ్యం కానిది ఏదీ లేదని మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ప్రతిజ్ఞ వాలంటీర్లతో చేయించారు. కార్యక్రమ అధ్యక్షులు, జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మనోహర్ జాతీయ సేవా పథకం వివిధ కార్యక్రమాలను వాటి యొక్క ప్రయోజనాలను తెలిపి వాలంటీర్లు మానవసేవే మాధవసేవ అన్న సూక్తితో ముందుకు సాగాలని సామాజిక సేవలో ముందుండాలని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాఫర్ మాట్లాడుతూ విద్యార్థులు సేవా భావంతో పాటు పరిసరాల పరిశుభ్రత, కచ్చితంగా వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకోవడానికి ముందుండాలని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకము ఉన్నతమైన ఆశయాలతో ఏర్పడిందని దీని ఆశయాలను మరియు లక్ష్యాలను వాలంటీర్లు ముందుకు తీసుకువెళ్లాలని ప్రోత్సహించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయంతి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం అంటేనే నా కోసం కాదు నీకోసం అనే నినాదం అని వాలంటీర్లు దీన్ని గుర్తించుకొని సమాజ సేవలో నిమగ్నం అవ్వాలని పిలుపునిచ్చారు. కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ వాలంటీర్లు సమాజసేవ మాత్రమే కాకుండా మనోవిజ్ఞాన విషయాలను మరియు శాస్త్ర సాంకేతిక విషయాలను నేర్చుకోవడం పై కూడా శ్రద్ధ పెట్టాలని జాతీయ సేవా పథకంలో ఇవన్నీ భాగం అని అన్నారు. ఆచార్య సూరేపల్లి సుజాత మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలు అనేక రకాల వ్యాధులపై వాలంటీర్లు విస్తృతమైన ప్రచారం చేయాలని అన్నారు. సుమారు 450 మంది వాలంటీర్లు వివిధ కళాశాల నుండి వచ్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు డాక్టర్ తిరుపతి, డి విజయ ప్రకాశ్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ సునీత మరియు జిల్లాలోని వివేకానంద కళాశాల నుండి మహేష్ ఉమెన్స్ కళాశాల నుండి డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ మొగిలి, డాక్టర్ స్రవంతి, చొప్పదండి కళాశాల నుంచి సబితా రాణి అల్ఫోర్స్ కళాశాల నుండి అనిల్ అక్షయ కళాశాల నుంచి రమేష్, గవర్నమెంట్ జూనియర్ కళాశాల నుంచి ప్రేమ్ సాగర్, వివిధ కళాశాలల ప్రోగ్రాం ఆఫీసర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి చెక్కులు అందించిన ఎమ్మెల్యే

**సూర్య జమ్మికుంట**



హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జమ్మికుంట మండలం తో పాటు జమ్మికుంట పట్టణంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందచేశారు. జమ్మికుంట పట్టణం 30 వార్డుల లో జమ్మికుంట మండలంలో జగ్గయ్యపల్లి, పెద్దంపల్లి, మాచనపల్లి, జమ్మి కుంట పట్టణం, మడిపల్లి, శాయంపేట, నాగంపేట, తనుగుల, పాపక్కపల్లి, వావిలాల, నగురం, విలాసాగర్, బిజ్జిగిరి షరీఫ్, కోరపల్లి గ్రామాల్లో చెక్కు లు పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా, బీఆర్ఎస్ పార్టీతో కలిసి పోరాటానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెప్పారు. మంగళవారం నాడు ఆయన జమ్మికుంట అర్బన్, జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లో చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్లో 43 చెక్కులు మొత్తం 12,26,500/- రూపాయల చెక్కులను, జమ్మికుంట రూరల్ లో 45 చెక్కులు, మొత్తం ₹10,75,000/ రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధితులకు ఆర్థిక భరోసా ఇవ్వడమే కాకుండా, ఆరోగ్యశ్రీ పథకం కింద అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికీ మెరుగైన సేవలు అందించేలా పని చేస్తా అని పేర్కొన్నారు. పాడి కౌశిక్ రెడ్డి వర్షంలోనూ చెక్కులు పంపిణీ చేస్తూ ప్రజల నుండి విశేష అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష
## దరఖాస్తుల గడువు పొడిగింపు

**సూర్య, చొప్పదండి**

జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ 2025- 26 విద్యా సంవత్సరమునకు గాను ఆన్లైన్ దరఖాస్తుల గడువు అక్టోబర్ 7వ తేదీ 2024 వరకు పొడిగించడం జరిగిందని ప్రిన్సిపాల్ పి. మంగతాయారు తెలియజేశారు. అక్టోబర్ 8, 9వ తేదీలలో దరఖాస్తుదారులకు పొరపాట్లు సరిదిద్దుకొనుటకు అవకాశం కల్పించబడుతున్నదని తెలియజేశారు. (జెండర్, కేటగిరి, ఏరియా, డిజేబులిటీ.)పై అవకాశమును సద్వినియోగం చేసుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, ఇల్లందకుంట**

శ్రీరాములపల్లి గ్రామ పంచాయతీ కార్మికుడు చిలుక తిరుపతి అనారోగ్యంతో మరనించగా దహన సంస్కారాల కొరకు 10000/- లను గ్రామ పంచాయతీ నుండి మృతుని కుటుంబానికి మండల పంచాయతీ అధికారి రాజేశ్వర్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది కారోబర్ వీరన్న, రాములు, ప్రశాంత్, మల్లేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశావాహులు ఎందరు ఉన్న... అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం..

**- కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు పాపగారి రాజు గౌడ్.**

**సూర్య గంభీరావుపేట**



మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై ఆశావాహులు ఎందరు ఉన్న పార్టీ అధిష్టానం నిర్ణయమే శిరోధా ర్యమని, గంభీరావుపేట కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు పాపగారి రాజు గౌడ్ మండల అధ్యక్షుడు పంతం సురేష్ లు అన్నారు. మంగళవారం రోజున పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని నాయకులు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించి నిస్వార్ధపరుడైన గెలుపోటములతో సంబంధం లేకుండా సిరిసిల్ల నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటూ గడిచిన 20 సంవత్సరాల నుంచి సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి గురించి అహర్నిశలు కృషి చేస్తున్న కేకే మహేందర్ రెడ్డి గారిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన నాయకులపై క్రమశిక్షణ చర్యల కింద పార్టీ నుండి శాశ్వతంగా బహిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి తిరుపతి గౌడ్ ఏనాడు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడలేదని అన్నారు. కేవలం స్వార్ధ రాజకీయాల కోసం కేకే పై అనుచిత వాక్యలు చేస్తున్నారని ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి పునరావృతం కావద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం రాజుగౌడ్,ఎలుక రాజుమహ్మద్,ఆజాం, జంగం రాజు,ఏడబోయిన ప్రభాకర్, రాజనర్సు విఠల్ నాయక్,బలరాం రెడ్డి,సంతోష్ గౌడ్, రామచంద్రారెడ్డి,బాల్ రెడ్డి,యాదుల నాంపల్లి ,మహేష్ ,కుమ్మరి శంకర్ రాజుపేట లచ్చయ్య,సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

## వాణి నికేతన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

స్థానిక వాణిని కేతన్ డిగ్రీ ,పీజీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా NSS యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా క్రమశిక్షణ సమాజంలో సేవ ఎలా చేయాలో, అనేక సామాజిక విషయాలు తెలుస్తాయని తెలిపారు. అలాగే శాతవాహన విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొని స్వచ్ఛభారత్ నిర్వహించి పిచ్చి మొక్కలు ,గడ్డిని తొలగించి ప్లాస్టిక్ కవర్లను ఉపయో గించరాదని ర్యాలీ నిర్వహించారు. వీరిని యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ Dr. Eమనోహర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ & NSS- P.O పెద్ది రమేష్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉపకరణాలు తక్కువ ధరల్లో అందుబాటులో ఉన్నాయి

**కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్**

**సూర్య కరీంనగర్ టౌన్**

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అనుబంధిత ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (EESL) భాగస్వామ్యంతో విద్యుత్ వినియోగదారులందరికి విద్యుత్ వినియోగం తగ్గించడంలో నాణ్యమైన విద్యుత్ ఉపకరణాలు అనగా LED బల్బులు, ట్యూబ్ లైట్లు , ఇండక్షన్ స్టవ్ , 5 స్టార్ BLDC ఫ్యాన్లు, సూపర్ ఎఫిషియంట్ ఎయిర్ కండిషనర్లు, LED ఇన్వర్టర్ బల్బులు తదితర విద్యుత్ ఉపకరణాలు తక్కువ ధరల్లో అందుబాటులో ఉన్నాయని కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ అన్నారు . వినియోగదారులు ముందుగా www .tgnpdcl.com వెబ్సైట్ లో లాగిన్ అయ్యి ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ వారి హెూం పేజీ లోకి వెళితే అందుబాటులో ఉన్న విద్యుత్ ఉపకరణాలను కొనుగోలు చేయవచ్చని తెలిపారు . వినియోగదారులకు కావాల్సిన విద్యుత్ ఉపకరణాలు సులభతరంగా ఆర్డర్ చేసుకోవచ్చన్నారు. కొనుగోలు చేసిన వస్తువులను నేరుగా ఇంటికే డెలివర్ చేయబడతాయని పేర్కొన్నారు . ఆలాగే ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (EESL) పేజీ లో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను కూడా స్కాన్ స్కాన్ చేసి ఆర్డర్ చేసుకోవచ్చన్నారు . ఈ విద్యుత్ ఉపకరణాలు అందుబాటులో ధరలకు , మన్నిక లభించడమే కాక , విద్యుత్ బిల్లుల ఆదా లాంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు .

## బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేత

**సూర్య బోయినపల్లి.**



బోయిన్పల్లి మండలము విలాసాగర్ లో గత కొన్ని రోజుల క్రితం విలాసాగర్ ప్రాంతంలో మిడ్ మానేరు వరద కాలువ నందు విద్యుత్ షాక్ తో గొర్లు మృతి చెందడం జరిగింది. ఆ యొక్క గొర్రెలను వెటర్నరీ డాక్టర్తో పంచనామా నిర్వహించి గా విద్యుత్ షాక్ తో మృతి చెందాయని వెటర్నర్ డాక్టర్ ఇచ్చిన నివేదిక ప్రకారం విలాసాగర్ గ్రామానికి చెందిన పూలే కొమురయ్య కి గొర్ల నష్టపరిహారం కింద సెస్ కార్యాలయం నుండి చెక్కు అందజేయడం జరిగింది. బాధితునికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్,సెస్ ఏ ఈ ప్రశాంత్ ,సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలతో పార్టీని బలోపేతం చేయాలి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి సిపిఎం పార్టీని బలోపేతం చేయాలనీ సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మంకమ్మ తోట కార్యాలయంలో అకల్ సింగ్ అధ్యక్షతన సిపిఎం యువజన శాఖ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడుతూ కరీంనగర్ టౌన్ లో పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంట నే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు దేశ రాజకీయాలలో కామ్రేడ్ సీతారాం ఏచూరిది చెరగని ముద్ర అన్ని, తన మేధస్సుతో దేశంలో మతోన్మాద శక్తులకు అడుకట్ట వేశాడని వారు తెలిపారు. కమ్యూనిస్ట్ యోధుడు మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి పార్టీని మరింత బలోపేతం చేయలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో జిల్లా కమిటీ సభ్యులు నరేష్ పటేల్ పాల్గొన్నారు. నూతన శాఖ కార్యదర్శిగా ఎం రఘుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో కమిటీ సభ్యులు అఖిల్ సింగ్ ఆకాష్ అజయ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య మంథని రూరల్**



జాతీయ సేవా పథకం ( ఎన్ ఎస్ ఎస్ ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంథనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. చదువుతో పాటు సేవా కార్యక్రమాలు కూడా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందన్నారు ఈ కార్యక్రమంలో పీ.ఓ.ఎల్.ఆర్ కే రెడ్డి, అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్రావు, తిరుమల్, శ్రీదేవీ, దీపరాణి,కొమరయ్య,సిబ్బంది రాజన్న,బియ్యబని, అనసుర్య,ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలి

**సూర్య, హుజురాబాద్**

ప్రభుత్వం వెంటనే ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ ను కేటాయించాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం హుజురాబాద్ పట్టణంలో జిల్లా అధ్యక్షులు కూతాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు హాజరై మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎస్టీల వర్గీకరణ చేపట్టే ముందు విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందని తెగలను గుర్తించి ఎస్టీలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వానికి



డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు వర్గీకరణ తీర్పును గౌరవించి ఎస్టీ వర్గీకరణ ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏబిసిడి వర్గీకరణ చేసేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం క్రిమిలేయర్ పరిగణంలోకి తీసుకోవద్దని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో దాదాపుగా 8 లక్షల జనాభా కలిగి ఉండి విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నామని ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి అవసరమైన బడ్జెట్ ని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దగ్గర ఉన్న గిరిజన మంత్రిత్వ శాఖతో ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు కలవాలంటే తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, ఆ ప్రత్యేక శాఖకు మంత్రినీ కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేవెల్లి రాజలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బండి సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కూతాడి కుమార్, మానుపాటి మల్లేశం, జిల్లా నాయకులు మొగిలి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామ పరిధిలోని ఎల్ ఎండి కాలనీలోగల రాంలీల మైదానంలో నిర్వహించనున్న విజయ దశమి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ దసరా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా ఉత్సవ కార్యనిర్వాహ క కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ గా కుంట రాజేందర్ రెడ్డి, కో-కన్వీనర్ గా గవ్వ రాజేందర్ రెడ్డి, సభ్యులుగా కేతిరెడ్డి ఎల్లారెడ్డి, గూడ కమలాకర్, గవ్వ రవీందర్ రెడ్డిలను ఎన్నుకున్నామని ఆయన తెలిపారు. విజయ దశమి ఉత్సవాల సందర్భంగా ఎల్ ఎం డీ కాలనీ లోని రాంలీలా మైదానంలో రావణాసుం



ుడి దిష్టబొమ్మ దహనం చేసే కార్యక్ర మాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నద ని, ఆ ఆనవాయితీని కొనసాగిస్తూ ఈసారి రాంలీలా మైదానంలో విజయ దశమి వేడుకలను అంగరంగ వైభవంగా, అట్టహాసంగా నిర్వహిం చేందుకు ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఎన్నడూ లేని విధంగా ఈసారి వివిధ శాఖల ఉద్యోగులను కూడా ఈ వేడుకల్లో భాగస్వాములను చేస్తున్నామని, విజయ దశమి వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, రాజకీయ, ఉద్యోగ, కళా రంగాలకు చెందిన వారు కుటుంబాల సమేతంగా ఇక్కడికి వస్తుంటారని, వారందరిని అలరించేందుకు సాంస్కృతిక కార్యక్ర మాలను కూడా నిర్వహిం చనున్నా మని, అలాగే వారికి ఎలాంటి అసౌక ర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించేందుకు ఉత్సవ కమిటీకి బాధ్యతలు అప్పగించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మా పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, ఇల్లంతకుంట మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, బుధారపు శ్రీనివాస్, సిరిగిరి కొండల్ రావు, ఇనుకొండ వీర చంద్రారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కాలువ మల్లేశం, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, పోలు రాము, పోలు రమేశ్, నోముల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న హైదరాబాద్ జరిగే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్

**సూర్య కరీంనగర్ టౌన్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27 న హైదరాబాదులో జరిగే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయాలని పోస్ట్ ఆవిష్కరణ జిల్లా కార్యాలయం మంకమ్మతోట లో చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ దాదాపు మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్లు విడుదల చేయక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 16 మండలాలు ఉంటే ఏ ఒక్క మండలానికి కూడా రెగ్యులర్ ఎంఈఓ లేని పరిస్థితి ఈ జిల్లాలో నెలకొంది అని వారు తెలియజేశారు. జిల్లావా ్యప్తంగా ముగ్గురు మాత్రమే ఇన్చార్జి ఎం ఈ ఓ కొనసాగుతున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది కావున ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీసం అధ్యాపకులు లేక విద్యార్థులు అనేక




ఇబ్బందులు పడుతున్న గాని ప్రభుత్వాలుమాత్రం నిమ్మకు నేరెక్కినట్లు వ్యవహరిస్తున్న పరిస్థితి ఉంది. కావున వెంటనే డీఎస్సీ ఫలితాలు వెల ్లడించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. కరీంనగర్లో అనేకమంది మేధావులను అందించిన సైన్స్ వింగ్ కళాశాల శిథిల వ్యవస్థలో ఉన్న పరిస్థితి ఉంది కావున నూతన భవనం ప్రారంభించి దాదాపు 5 సంవత్స రాల గడుస్తున్నా కానీ ఇంతవరకు కూడా దానిని పూర్తిచేసి ప్రారంభించిన దాఖలా లు లేవు కావున వెంటనే ప్రారంభించి, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయా లని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఆర్ట్స్ కళాశాల సరిపడా తరగతి గదులు లేక షిఫ్ట్ వైస్ నడుస్తుంది, కావున ఆర్ట్స్ కళాశాలకు నూతన భవనాలు నిర్మించాలి అని డిమాండ్ చేశారు. అదే విధంగా కళాశాల హాస్టల్ లో దాదాపు అద్దె భవనాల్లో అరకొర వసతులతో కొనసాగుతున్న పరిస్థితి ఉంది కావున నూతన భవనాలను నూతన భవనాలు నిర్మించి, పెరిగిన ధరలకు అనుగు ణంగా మెస్ కాస్మోటింగ్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న హైదరాబాదులో జరిగే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులను మేధావులను కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ పూజ, జిల్లా అధ్యక్షులు కంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు ఏ వినయ్, తిప్పారాపు రోహిత్, సహాయ కార్యదర్శి బొగేశ్, నాయకులు అక్షయ్, చందు, నిహారిక, సుష్మిత, భావేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో మంగళవారం శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మైపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. చదవడం కాకుండా సమాజం పట్ల అవగాహన అవసరం అన్నారు. ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలంటే క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, పట్టుదల, త్యాగం, శీలం విద్యార్థులకు పట్టుకొమ్మలు అన్నారు. నేటి యువతరం దేశ భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, తెలుగు అధ్యాపకులు మేకల నవీన్ కుమార్ ఎన్ఎస్ఎస్ గురించి ఎన్ఎస్ఎస్ గీతాలను ఆలపించారు. ఎన్ఎస్ఎస్ సేవా భావాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి, అధ్యాపకులు నవీన్ కుమార్, భద్రయ్య, తిరుపతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య, వీణవంక**



వీణవంక ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ప్రిన్సిపల్ కే. రాజిరెడ్డి అధ్య క్షతన 55వ ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవంను జరుపుకున్నారు. ప్రిన్సి పల్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చదువుకుంటూ సేవాభావం, దేశభక్తి, సామాజిక స్పృహ కల్పించడానికి ఎన్ఎస్ఎస్ పథకం ఉపయోగపడుతుందని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దత్తత తీసుకున్న గ్రామంలో మూఢ నమ్మకాలపై చైతన్య పరుస్తారని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పై గ్రామస్తులకు తెలియపరుస్తారని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. రవీందర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బాల్య వివాహాల పట్ల కలిగే నష్టాలను తెలియజేయడంతో పాటు ఎన్ఎస్ఎస్ లో చేరిన విద్యార్థులకు వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు వ్యక్తిత్వ వికాసం పొందు తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకుడు ఎం. రామ్ మోహన్, అధ్యాపకులు కే. శోభన్ బాబు, జైపాల్ రెడ్డి, కరుణ, కల్పన, సుమలత, శైలజ, స్వప్న తో పాటు బోధనేతర సిబ్బంది జమీల్, రాజశేఖర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కనుకులగిద్దలో ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలంలోని కనుకులగిద్ద గ్రామంలో మహి ళ మాతృశక్తి ఆధ్వర్యంలో మంగళవారం బొడ్డెమ్మ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా విశ్వహిందూ పరిషత్ మహిళా మాతృ శక్తి గ్రామ అధ్యక్షురాలు లింగాల రజిత మాట్లాడుతూ బొడ్డెమ్మ పండుగ అంటే ఏమి టి..? దాని విశిష్టతను ప్రజలకు వివరించారు. అలాగే బొడ్డెమ్మ పండుగను కన్నెపిల్లలు చేసుకునే పండగ అని, వినాయక చవితి పండుగ తర్వాత వచ్చే భాద్రపద బహుళ పంచమి నుండి తొమ్మిది రోజులు అనగా అశ్వయుజ శు ద్ధ పాడ్యమికి ముందు వచ్చే అమావాస్య వరకు జరుపుకునే పండుగ అని లేదా చిన్న బతుకమ్మ వచ్చే వరకు జరుపుకునే పండుగ అని తెలిపారు. ఆ తర్వాత మహిళలందరూ కలిసి స్థానిక పుట్ట దగ్గరికి వెళ్లి పుట్టను తవ్వి మట్టి తీసి బొడ్డెమ్మను తయారు చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు కంకణాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కనుకులగిద్ద గ్రామంలో బొడ్డెమ్మ వేడుకలను ఘనంగా జరుపు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి గ్రామ శాఖ అధ్యక్షురాలు లింగాల రజిత, కంకణాల లక్ష్మి, లింగాల నీరజ, జాలి లక్ష్మీ, రెడ్డి కవిత, ములుగు రాజేశ్వరి, లింగాల లావణ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువతీ, యువకులు గ్రంథాలయంని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ యువతీ ,యువకులు, నిరుద్యోగులు గ్రామంలోని గ్రంథాలయం ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయం మాజీ డైరెక్టర్ ఇజ్జగిరి లడ్డు రాజు అన్నారు. దిన పత్రికలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని, రోజు గ్రంథాలయం కి వెళ్లి చదువుకుంటాం కాంపిటీషన్ బుక్స్ అక్కడే వుండి చదువుకుంటాం అనుకునే వాళ్ళు మీకు కావాల్సిన బుక్స్ వివరాలు తెలపాలని అన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో తెప్పించి గ్రంథాలయములో ఉంచుతామని అన్నారు. కావున గ్రంథాలయం ని ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు.

### ఓటరు జాబితా ప్రత్యేక సవరణ

# ముందస్తు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి పరిశీలన

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ముందస్తు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి పరిశీలన,పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ముందస్తు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి పరిశీలన కార్యక్రమం తో పాటు, ఫారం 6, 7, 8 లను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల ప్రింటింగ్ కై ఇప్పటివరకు మూడు జిల్లాల నుండి మాత్రమే అప్డేట్ వివరాలు వచ్చాయని, తక్కిన అన్ని జిల్లాలు తక్షణమే సెప్టెంబర్ 24 వరకు అప్డేట్ వివరాలు పంపించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ లో భాగంగా బిఎల్వోలు




నూటికి నూరు శాతం పోలింగ్ కేంద్రాలను, పోలింగ్ కేంద్రాల లొకేషన్లను పరిశీలించి ఫోటో అప్లోడ్ చేయాలని తెలిపారు.పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈనెల 30న పబ్లిక్ నోటీసు జారీ చేయడం జరుగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈఆర్ఓ ల నియామకంపై సవరించిన ప్రతిపాదనలు పంపాల్సి ఉంటే తక్షణమే పంపించాలని జిల్లా కలెక్టర్లతో కోరారు. ఫారం 6,7,8 లకు సంబంధించి నోటిస్ పీరియడ్ పూర్తయి ఉంటే తక్షణమే వాటిని



పరిష్కరించాలని, ఓటరు జాబితా పై ఇంటింటి పరిశీలన తర్వాత కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తక్షణమే పంపించాలని ఆదేశించారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం అధికారులు పాల్గొనగా.. కరీంనగర్ కలెక్టరేట్ నుండి కలెక్టర్ పమేలా సత్పతి,అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్,ట్రై ని కలెక్టర్ అజయ్ యాదవ్,%ఎతీశ్% పవన్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# నేటి బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ విజయవంతం చేయండి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దేశవ్యాప్తంగా 25వ తేదీ బుధవారం రోజున మెంబర్షిప్ డ్రైవ్ చేయాలని పార్టీ అధినాయకత్వం నిర్దేశించిందని, జాతీయ పార్టీ పిలుపుమేరకు జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లాలోని బిజెపి , వివిధ మోర్చా బాధ్యులందరూ తమ బూత్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం, కరీంనగర్ పట్టణంలోని పలు డివిజన్లోని పోలింగ్ బూత్ లలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



పర్యటించి, సభ్యత్వ నమోదుపై స్థానిక బిజెపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియపై బిజెపి జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్రంలో 50 లక్షల సభ్యత్వం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ముఖ్యంగా సభ్యత్వ నమోదు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎంతో దోహదపడుతు ందన్నారు. ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి వెళ్లి అన్ని వర్గాల నుండి సభ్యత్వాలు స్వీకరించాలని ఆయన సూచించారు. ప్రతి పోలింగ్ బూత్ లో పెద్ద మొత్తంలో సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. బుధవారం రోజున పార్టీ శ్రేణులంతా సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టాలని, రాష్ట్రంలోనే జిల్లాను నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, నాయకులు తిరుపతి రెడ్డి, అరుణ్, అనిల్, తనుకు సాయి, దేవి శెట్టి నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా సంటి గంగారం నియామకం...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న నర్మాల గ్రామానికి చెందిన సంటి గంగారం ను మండల విద్యాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది.విద్యాధికారి సంటి గంగారం నియామకం పట్ల గ్రామ ప్రజలు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# పది వేల బిజెపి సభ్యత్వాలు నమోదు చేయించండి.

**- వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి వికాస్ రావు**

**సూర్య - కథలాపూర్**

మండలంలో బిజెపి పార్టీ సభ్యత్వాలను అధికంగా చేయించా లని బిజెపి వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని గంభీర్ పూర్, తాండ్రియల, పోతారం గ్రామాలలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీలో పది వేల మందితో సభ్యత్వం నమోదు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తు, ప్రతి ఒక్కరు సభ్యత్వం కోసం చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపల్లీ గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు రాచమడుగు వేంకటేశ్వర రావు, మల్యాల మారుతి, కాశోజీ ప్రతాప్, గాంధారి శ్రీనివాస్,మహేష్, నరేష్, అంజయ్య, తదితరులు ఉన్నారు.

## రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**- సీఎంను కోరిన రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గోపతి వెంకటేశ్వర్లు**

**సూర్య జగిత్యాల**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రేషన్ డీలర్లకు తగిన విధంగా న్యాయం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారని వాటిని అమలు చేయాలని జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గోపతి వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.
మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ లో సమావేశం నిర్వహించగా జగిత్యాల జిల్లానుండి పెద్ద ఎత్తున హాజరుకాగా గోపతి వెంకటేశ్వర్లు, వేముల ఆనంతరెడ్డి, టేకుమల్ల విజయ, కలమడుగు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రేషన్ డీలర్లకు 5 వెల గౌరవవేతనం, క్వింటాలుకు 300 కమిషన్, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడంతో పాటు దిగుమతి హమాలీలకు కూలీ ప్రభుత్వమే భరించడం వంటి ఎన్నికల హామీలను అమలు చేయాలని వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రేషన్ డీలర్లు చాలి చాలని కమిషన్ తో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఆదుకోవాలని వెంకటేశ్వర్లు కోరారు. అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతుందని ముఖ్యమంత్రి చొరవచూపి వెంటనే హామీలను అమలుపర్చలని విజ్ఞప్తి చేశారు.

## పశు వైద్య కళాశాలలో స్వచ్ఛభారత్

**సూర్య- కోరుట్ల**

పట్టణంలోనిపీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యా లయం, పశు వైద్య కళాశాల కోరుట్ల లో జాతీయ సేవా పథకంలో భాగంగా కళాశాల ఆవరణంలో మంగళవారం జాతీయ సేవ దినోత్సవం పురస్కరించుకొని స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను ,చెత్త తొలగింపు చేయడం జరిగింది, వివిధ రకాల మొక్కలు నాటడం జరిగినది.

## మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**- మేయర్ సునీల్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




మున్సిపల్ కార్మికుల సేవలు వెలకట్ట లేనివని, కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని మేయర్ సునీల్ రావు అన్నారు.స్వచ్ఛతా హి సేవా వారో త్సవాల్లో భాగంగా సఫాయి మిత్ర సురక్ష శివార్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మి కులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మేయర్, కలెక్టర్, అదనపు కలెక్టర్,మున్సిపల్ కమిషనర్లు ఆరోగ్య కార్డులు,బీమా పత్రాలు, రక్షణ సామగ్రి అందించారు. మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ, నగరపాలక సంస్థ తరఫున మున్సిపల్ కార్మికులకు బీమా ప్రీమియం చెల్లి స్తున్నట్లు తెలిపారు. ఇందుకు సుమారు రూ. 4,80,000 కేటాయించామ న్నారు. ఔట్ సో ర్సింగ్ కార్మికుల్లో ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యు లకు ఉద్యోగం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులు పనులకు వచ్చేటప్పుడు హెల్త్ కార్డులు వెంట తెచ్చుకోవాలన్నారు. ప్రతి మంగళవారం,గురువారం ప్రభు త్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్మికులకు సూచించా రు. రోడ్లపై చెత్త వేయవద్దని.. తడి , పొడి చెత్తను వేరువేరుగా అందించాల ని ఇంటి యజమానులకు చెప్పాలన్నారు.మున్సిపల్ కమిషనర్ మాట్లాడు తూ కోవిడ్ కాలంలో పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు ఎంతో సేవ చేశార న్నారు. కంటి పరీక్షతోపాటు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థలో కొత్త పల్లిని విలీనం చేయాలి

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మేజర్ గ్రామపంచాయతీగా వున్నపుడు అభివృద్ధి బాగా అద్భుతంగా జరిగింది. దానిని 2018 ఆగష్టులో తెరాస ప్రభుత్వం మున్సిపల్ గా అప్ గ్రేడ్ చేసిన వెంటనే ఎన్నికలు జరిగాయి, ఆహా ఎన్నికల్లో తెరాస పార్టీ మున్సి పాలిటీ కైవసం చేసుకున్నారు. కొత్తపల్లి గ్రామం మున్సిపా లిటీ అయినప్పటికి తెరాస ప్రభుత్వంలో కొత్తపల్లి మున్సిపాలిటీ కొంచెం కూడ అభివృద్ధి జరగలేదు. మున్సిపల్ అయినాక కొత్తపల్లి పట్టణంలో ఇంటి పన్ను విపరీతంగా పెంచి పట్టణంలోని నిరుపేద కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసినారు. కొత్తపల్లి పట్టణ చుట్టూ పక్కన గల గ్రామాల లో ఓపెన్ జిమ్, గ్రంథాలయం లాంటి వసతులు ఏర్పాటు చేసినారు అదే మన కొత్తపల్లి పట్టణ ప్రజలకు ఏం అభివృద్ధి చేసినారు ఈ పాలక వర్గం శ్వేత పత్రం విడుదల చేయాలి అదే విధంగా కొత్తపల్లి మున్సిపాలిటీగా చేసిన తెరాస ప్రభుత్వం కొత్తపల్లి మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు తీసుకురా వాల్సిన చైర్మన్, కౌన్సిలర్స్ మరియు కో ఆప్షన్ మెంబెర్స్ కూడ ఏం చేసిన రో పట్టణ ప్రజలకు తెలుసు.కానీ మన కొత్తపల్లి పట్టణాన్ని కార్పొరేషన్లో విలీనం చేయడానికి ప్రపోసల్ కి కొత్తపల్లి పట్టణ ప్రజలు చాలా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు. కావున కొందరు రాజకీయ నాయకులు రాజకీ య లబ్దిని కోల్పోతామనే భయంతో పట్టణ ప్రజలకు స్థానిక తెరాస కౌన్సిల ర్స్ ప్రజలకు ఇంటి పన్ను పెరుగుతుంది అని తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. కొత్తపల్లి పట్టణ ప్రజలు మీరు గుర్తుపె ట్టుకోవలిసింది ఒకటే మన కొత్తపల్లి పట్టణాన్ని కార్పొరేషన్లో విలీనం చేస్తే స్మార్ట్ సిటీ నిధుల కింద మన పట్టణం చాలా చాలా అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది.అని కొత్తపెల్లి పట్టణ సామాజిక సేవ ప్రజల మన్నెల పొందిన వ్యక్తిగా చిట్కురి శ్రీనివాస్ కోరారు.

## 55వ ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**




స్థానిక వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించ డం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందా శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా యూనిట్ 1ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా క్రమశిక్షణ సమాజంలో సేవ ఎలా చేయాలో, అనేక సామాజిక విషయాలు తెలుస్తా యని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిస్టిక్ చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఏ. సంపత్ బాలికల సంరక్షణ, స్పై కెమెరా పై అవగాహన కల్పించారు.బాలికలు చరవాణి ఉపయోగించడంలో చాలా జాగ్రత్తగా ఉండాలని అందులో ఉన్న మోసాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ మహిళల కోసం ఎన్నో ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వాటి గురించి వివరించి,ప్రతి ఒక్కరూ సమస్యలను ధైర్యంగాఎదుర్కోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్ ,బైరం మహేష్ ఏ సి ఓ బి సంపత్ కుమార్ ఏవో బి శ్రవణ్ కుమార్ రామేశ్వరరావు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్సిసి తో రక్షణ దళాల్లో ఉద్యోగ అవకాశాలు

## - సుబేదార్ మనోజ్ సింగ్

**సూర్య జగిత్యాల**

ఎన్సిసితో రక్షణ దళాల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచని సుబేధార్ మనోజ్ సింగ్ అన్నారు. జగిత్యాల ఎస్ కే ఎన్ ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో మంగళవారం జరిగిన ఎన్సిసి ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో 9వ బెటాలియన్ నుండి ఆర్మీ అధికారి సుబేదార్ మనోజ్ సింగ్, హవల్దార్ ఉపేందర్ సింగ్ పాల్గొన్నారు. ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులను శారీరక దృఢత్వం పరుగు పందెం లలో సామర్థ్య పరీక్షలు నిర్వహించి ఎన్సిసి లోకి చేర్చుకున్నారు.



ఈ సందర్భంగా మనోజ్ సింగ్ మాట్లాడుతూ ఎన్సిసి ద్వారా మంచి వ్యక్తిత్వం క్రమశిక్షణ దేశభక్తి పెంపొందుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్సిసి సర్టిఫికెట్ ద్వారా త్రివిధ దళాల్లో ఉద్యోగాలు లభిస్తాయని అలాగే రక్షణ దళాల్లో పోలీస్ వివిధ యూనిఫామ్ సర్వీసెస్ లలో అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అరిగెల అశోక్ మాట్లాడుతూ ఎన్సిసి తమ కళాశాలకు ఎంతో గర్వకారణమని ఎంతోమంది క్యాడెట్లు త్రివిద దళాల్లో రక్షణ రంగంలో ఉద్యోగాలు సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సిసి అసోసియేషన్ సిసి అధికారి లెఫ్టినెంట్ పర్లపల్లి రాజు, సీనియర్ కాడేట్లు రాకేష్, అంజి, ప్రవీణ్, అశ్విని, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ తో సమగ్ర వ్యక్తిత్వ వికాసం

**- జాతీయ అవార్డ్ గ్రహీత డాక్టర్ మనోహరా చారి**

**సూర్య జగిత్యాల అర్బన్**




ఎన్ఎస్ఎస్ తో సమగ్ర వ్యక్తిత్వ వికాసం పొందవచ్చని జాతీయ అవార్డ్ గ్రహీత డా. మనోహరా చారి అన్నారు. మంగళవారం జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. కె.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఉపన్యాసకులు, జాతీయ ఎన్ఎస్ఎస్ అవార్డు గ్రహీత, డాక్టర్ మనోహ రాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సేవా పథకం 40,000 వాలంటరీలతో 1969లో మొదలై ప్రస్తుతం 38 లక్షల వాలం టరీలను కలిగియున్నదన్నారు. ఈ విభాగం ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం అలవర్చుకొని ప్రగతి నిర్మాణానికి తోడ్పడాలన్నారు. కనుక విద్యార్థులందరూ ఎన్ఎస్ఎస్ వాలంట రీలుగా ముందుకు రావాలని ప్రోత్సహించారు. ఇందులో భాగంగా వాలంటరీలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా సాంప్రదాయక జానపద నృత్యాలతో అలరించారు. దీనిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి. శ్రీలత, డి. సుజాత, వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య ,వాసవి, ప్రమోద్ కుమార్, ,నీరజ,జమున, సునీత వాలంటరీలు విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# క్రీడలను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో మంగళవారం జగిత్యాల జిల్లా స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడా పోటీలను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా విప్ జ్యోతి ప్రజ్వలన చేసి, ఒలంపిక్, ఫ్లాగ్ ఆవిష్కరణ చేసి క్రీడలను ప్రారంభించారు. వారి వెంట జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ లక్ష్మిరాం నాయక్,డి ఈ వో జగన్ మోహన్ రెడ్డి, రవి బాబు,స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,కౌన్సిలర్లు, నాయకులు, క్రీడాకారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి కె.చంద్ర దీపక్

**సూర్యమల్యాల..**



మండలంకేంద్రంలో వరి పంట పొలాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి కె.చంద్ర దీపక్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉన్నందున ప్రతి రైతు ఎకరానికి ఒక 45కేజీల యూరియా, 25కేజీల పొటాష్ ను చల్లుకోవాలి. సస్యరక్షణ యాజమాన్యంలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు ప్రస్తుతం వరిలో కాండం తొలుచు పురుగు, కంకి నల్లి సుడి దోమ సన్న రకాలలో వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఏ.మంజుల కే శ్రీనివాస్, ఈ శ్రీనివాస్, ఎన్ కారుణ్య కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ దేవాలయానికి నిధులు మంజూరు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప గుట్ట ప్రాంతంలో గల చింతల వాడలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి టిటిడి నుండి రూ 10 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధుల మంజూరి ప్రోసిడింగ్ పత్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పేర్ల సత్యం, బట్టు సునీల్, ములుమూరి రాజమౌళి, నాయకులు ఫఇమ్, అతి క్, భూమేష్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాం ను సన్మానించిన జిల్లా పెన్షనర్స్ నేతలు

**సూర్య జగిత్యాల టౌన్**




అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యల సాధన కోసం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం టీ ఈ జాక్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో జగిత్యాల జిల్లా నుంచి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. టీ ఈ జాక్ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో టీ పెన్షనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కోదండ రాం ను ఘనంగా సన్మానించారు. కోదండ రాం మాట్లాడుతూ సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు కృషిచేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విష్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాశ్ రావు, ఎం.డి.యాకూబ్, పాల్గొన్నారు.

## బోగేశ్వర ఆలయ భూములను రక్షించాలని ప్రభుత్వ విప్ కు వినతి

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి బొగేశ్వర ఆలయ భూమి ఆక్రమణకు గురైందని దానిని రక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మంగళవారం తక్కల్లపల్లి గ్రామ కమిటి సభ్యులు కలిశారు. అతి పురాతనమైన దేవాలయం అక్కడ ఉండేదని, దాని ప్రాముఖ్యతను ఎమ్మెల్యే కు వివరించారు. గుడి చుట్టు ఐదు ఎకరాల భూమిని గ్రామ ప్రజలు విరాళంగా అందజేశారు.ఆ భూమిని అక్రమంగా పట్టా చేసుకొని మరో వ్యక్తికి పట్టా చేశారని,ఆ దేవాలయ భూమిని తిరిగి ఆలయంకు ఇప్పించాలని వి డి సి అధ్యక్షుడు మిట్టపల్లి జైపాల్ రెడ్డి, సభ్యులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రంగు గంగారాం, చిలివెరి రమేశ్, పోచంపల్లి అంజయ్య తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ పంటల పరిశీలన

**సూర్య పెగడపల్లి**



మండలంలోని వ్యవసాయ క్షేత్రాలను మంగళవారం వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వరి, కంది, పంటలను పరిశీలించారు. పంటల పరిశీలనలో భాగంగా బ్యాక్టీరియా ఆకు, ఎండు తెగులు గుర్తించి వాటి నివారణకు రాగి ధాతు, శిలీంద్ర నాశిని,( కాపర్ ఆక్సి క్లోరైడ్, ప్లాంట మైసీన్)ల మిశ్రమాన్ని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. సంబంధిత పలు అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారులు సరోజినీ, పవన్, మల్లేశం, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# పది వేల బిజెపి సభ్యత్వాలు నమోదు చేయించండి.

**- వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి వికాస్ రావు**

**సూర్య - కథలాపూర్**



మండలంలో బిజెపి పార్టీ సభ్యత్వాలను అధికంగా చేయించాలని బిజెపి వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని గంభీర్ పూర్, తాండ్రియల, పోతారం గ్రామాలలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీలో పది వేల మందితో సభ్యత్వం నమోదు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తు, ప్రతి ఒక్కరు సభ్యత్వం కోసం చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపల్లీ గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు రాచమడుగు వేంకటేశ్వర రావు, మల్యాల మారుతి, కాశోజీ ప్రతాప్, గాంధారి శ్రీనివాస్,మహేష్, నరేష్, అంజయ్య, తదితరులు ఉన్నారు.

# రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**- సీఎంను కోరిన రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గోపతి వెంకటేశ్వర్లు**

**సూర్య జగిత్యాల**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రేషన్ డీలర్లకు తగిన విధంగా న్యాయం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారని వాటిని అమలు చేయాలని జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గోపతి వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ లో సమావేశం నిర్వహించగా జగిత్యాల జిల్లానుండి పెద్ద ఎత్తున హాజరుకాగా గోపతి వెంకటేశ్వర్లు, వేముల ఆనంతరెడ్డి, టేకుమల్ల విజయ, కలమడుగు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రేషన్ డీలర్లకు 5 వెల గౌరవవేతనం, క్వింటాలుకు 300 కమిషన్, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడంతో పాటు దిగుమతి హమాలీలకు కూలీ ప్రభుత్వమే భరించడం వంటి ఎన్నికల హామీలను అమలు చేయాలని వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రేషన్ డీలర్లు చాలి చాలని కమిషన్ తో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఆదుకోవాలని వెంకటేశ్వర్లు కోరారు. అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతుందని ముఖ్యమంత్రి చొరవచూపి వెంటనే హామీలను అమలుపర్చలని విజ్ఞప్తి చేశారు.

# పశు వైద్య కళాశాలలో స్వచ్ఛభారత్

**సూర్య- కోరుట్ల**



పట్టణంలోనిపీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం, పశు వైద్య కళాశాల కోరుట్ల లో జాతీయ సేవా పథకంలో భాగంగా కళాశాల ఆవరణంలో మంగళవారం జాతీయ సేవ దినోత్సవం పురస్కరించుకొని స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను ,చెత్త తొలగింపు చేయడం జరిగింది, వివిధ రకాల మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా. దాసరి శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిసరాల శుభ్రత, మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను వివరించారు, ప్రస్తుత కాలంలో చూస్తున్న వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలను ఎదురుకొని మనుశ్యుల జీవన మనుగడను భూమిపై కాపాడాలంటే మొక్కల పెంపకం ఒక్కటే మార్గం అని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అంబిక, డాక్టర్ పరశురాములు, డాక్టర్ సురేశ్‌బీ కళాశాల అధ్యాపకులు, కళాశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# సంకేత భాష పై దివ్యాంగులు పట్టు సాధించాలి

**- డి ఎం హెచ్ ఓ డాక్టర్ సమియుద్దిన్**

**సూర్య జగిత్యాల**



సంకేత భాష పై దివ్యాంగులు పట్టు సాధిస్తే, బాగా చదివి, నైపుణ్యం పెంపొందించుకొని వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలను అందుకునే అవకాశం లభిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.డి. సమియుద్దీన్ అన్నారు. సోమవారం నుండి ప్రారంభమైన అంతర్జాతీయ సంకేత భాష వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక మైనారిటీ రెసిడేన్షియల్ పాఠశాల విద్యార్థులకు సంకేత భాష పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ పద్మ విద్యార్థులకు చెవుడు రాకుండా తీసుకోవాల్సిన నివారణ, నియంత్రణా చర్యల గురించి సూచనలు, సలహాలు జాగ్రత్తలు తెలిపారు. సంకేత భాష పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోజిల్లా యన్.సి.డి ప్రోగ్రాం అధికారి డా.అర్చన, ఖిలాగడ్డ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. సంతోష్, పాఠశాల కోఆర్డినేటర్ శ్రీధర్, స్టాఫ్ నర్స్ రవి, ఆరోగ్య పర్యవేక్షకులు బి. మురళీధర్, ఎం.శ్యాంసుందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్య జనగణమనను పరిశీలించిన బీదర్ సీనియర్ సిటిజన్స్

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో 7 సంవత్సరాలుగా కొనసాగుతున్న నిత్య జనగణమనను పరిశీలించేందుకు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ కు చెందిన జైహింద్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు జమ్మికుంటలో పర్యటించారు 2017 ఆగస్టు 15వ తేదీన అప్పటి సీఐ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్య జనగణమన కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా ప్రారంభించారు భారతదేశంలో హర్యానాలోని ఈస్సార్ తర్వాత తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంటలో నిత్య జన గణ మన ప్రారంభమైంది. జమ్మికుంట పట్టణంలోని 16 ప్రధాన కూడళ్ల వద్ద మైకులను ఏర్పాటు చేయడంతో పాటు ఉదయం ఎనిమిది గంటలకు



ప్రతినిత్యం జనగణమన ప్రారంభమవుతుంది. జయహో నిత్య జనగణమన అంటూ పట్టణ ప్రజలతో పాటు వివిధ పనుల మీద వచ్చే ప్రజలు సైతం జనగణమన వచ్చే సమయానికి నిలబడి రెండు నిమిషాల పాటు జెండా వందనం చేయడం మంచి అలవాటుగా మారింది జమ్మికుంట పట్టణంలో జరుగుతున్న నిత్య జనగణమనను పరిశీలించేందుకు మంగళవారం కర్ణాటకలోని బీదర్ కు చెందిన జైహింద్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు పట్టణ ప్రజలు పోలీసులు స్వాగతం పలికారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో హర్యానా తర్వాత జమ్మికుంట పట్టణంలోనే నిత్య జనగణమన పాడడం జరుగుతుందని ఇక్కడి ప్రజలందరూ జనగణమన వస్తున్న సమయంలో ఉన్నచోటనే నిలబడి సెల్యూట్ చేయడం జరుగుతుందని, ఇక్కడి ప్రజల దేశభక్తికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తమ రాష్ట్రంలో సైతం ఇదే తరహాలో నిత్య జనగణమన కొనసాగించేందుకు పరిశీలనకు వచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బివిఎస్ఉప్పిన్, రామకృష్ణ మునిగల్ ,అరవింద్ కులకర్ణి, నిజ లింగప్ప తాగరే, గంగప్ప సావలే, రతన్ కమల్ తో పాటు జమ్మికుంట సీఐ రవి పట్టణ ప్రముఖులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రం చేసిన యువకులు

**సూర్య- కోరుట్ల**



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐలాపూర్ రోడ్డులో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మున్సిపల్ కమిషనర్ తో కలిసి పలు ప్రదేశాలను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 80 మంది యువకులు భాగస్వామ్యం కావడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ పట్టణంలోని యువకులు ,స్వచ్ఛంద సేవ సంఘాలు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని దీనిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్, అయిలాపూర్ రోడ్డు యువత మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ తీసి కళాశాల ఆవరణలో ఉన్న కలుపు మొక్కలను తొలగించారు. అనంతరం ఏర్పాటుచేసిన ఆవిర్భావ వేడుకలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవా భావం పెంపొందించేందుకే ఎన్ఎస్ఎస్ ఆవిర్భావం జరిగిందని విద్యార్థులు ప్రతి ఒక్కరితో సేవా భావంతో ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. కొఠారి కమిషన్ విద్యార్థులను ఏదో ఒక విధమైన సామాజిక సేవతో ముడిపెట్టాలని సిఫారసు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తిరుపతి, రాంప్రసాద్, బాలరాజు, లక్ష్మణ్, రత్నాకర్, ప్రసాద్, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు

## అత్యవసర సమయంలో రక్తం,ప్లేట్లెట్స్ దానం చేసిన రాయికల్ వాసులు.

**సూర్య, రాయికల్**





జగిత్యాల జిల్లా కేంద్రంలో భారతి బ్లడ్ బ్యాంక్ నందు రాయికలకు చెందిన సీనియర్ పాత్రికేయులు నాగమల్ల శ్రీకర్ ప్లేట్లెట్స్ దానం చేయగా,రాయికల్ నాలుగో వార్డ్ కు చెందిన యువ నాయకుడు కుర్మ ప్రేమ్ రెడ్డి రక్తదానం చేశారు.జగిత్యాల పట్టణానికి చెందిన డాక్టర్ విశాల్ అనే వైద్య విద్యార్థికి డెంగ్యూ జ్వరంతో బాధపడుతుండగా ప్లేట్లెట్స్ తీవ్రంగా పడిపోవడంతో అత్యవసరంగా “ఏబి” పాజిటివ్ రక్త కణాలు అవసరం ఉండడంతో,సమాచారం తెలుసుకున్న రాయికల్ కు చెందిన పాత్రికేయుడు నాగమల్ల శ్రీకర్ స్పందించి రక్త కణాలు దానం చేసి, వైద్య విద్యార్థి ప్రాణాలు కాపాడారు.అలాగే పెగడపల్లి మండల కి చెందిన నాగునూరి రమేష్ అనే వ్యక్తికి శస్త్ర చికిత్స నిమిత్తం “బి” పాజిటివ్ బ్లడ్ అవసరమని డోనర్స్ గ్రూపులో తెలపగా రాయికల్ నాలుగవ వార్డుకు చెందిన కుర్మ ప్రేమ్ రెడ్డి వెంటనే స్పందించి అత్యవసర సమయంలో 10వ సారి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ప్లేట్లెట్స్ దానం చేసిన పాత్రికేయుని,రక్తదానం చేసిన యువకుడ్ని రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు, నాలుగో వార్డ్ కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి,పలువురు నాయకులు అభినందించారు.

## రుణమాఫీ,రైతు బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని నిరసన

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దా నిరసన తెలిపిన రైతులు రైతు రుణమాఫీ,రైతు బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని రైతు వేదిక కి తాళం వేసి నిరసన తెలపడం జరిగింది. అలాగే రైతులు మాట్లాడుతూ పంద్రాగస్టు రోజున రెండు లక్షల రుణమాఫీ చేస్తా అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని ఇప్పటికైనా ప్రతి ఒక్క రైతుకు రైతు రుణమాఫీ చేయాలని అలాగే వానాకాలం సీజన్ దాదాపుగా ముగిసింది. ఇప్పటివరకు రైతు బందు రాలేదు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతు రుణమాఫీ, రైతు బంధు నిధులు మంజూరు చేయాలని కోరారు. లేని యెడల రానున్న రోజుల్లో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు ఏలేటి చిన్నారెడ్డి,నాంపల్లి రమేష్, కల్లెం చిన్న సాయన్న, బాస జలంధర్,తీగల రవీందర్ రెడ్డి,బద్దం సత్యారెడ్డి,సరసం ప్రసాద్, పడాల రాజేందర్ రైతులు పాల్గొన్నారు.

## వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలో ని గోడిశేలపేట, గ్రామంలో మంగళవారం ఏ ఈ ఓ, సందీప్ గ్రామం లో వరి పత్తి,పొలాలు సందర్శించారు.ఇందులో భాగం గా వరి లో బాక్టీరియా ఆకు ఎండు తెగులు గమనించారు. నివారణకు గాను ప్లాంటమైసిన్ 80 గ్రా లేదా అగ్రోమైసిన్ 80 గ్రాములు ఎకరానికి, సుడిదోమ నివారణకు గాను డైనోటే ఫ్యూరాన్ 80 గ్రాములు లేదా పైమెట్రోజెన్ 120 గ్రాములు ఎకరానికి 200 లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు, అలాగే ప్రత్తి లో నల్ల మచ్చ తెగులు నివారణకు ప్లాంటేమైసిన్ లేదా స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము 10 లీటర్ ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పంచాయితీ రికార్డుల తనిఖీ

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని ఐలాపూర్ గ్రామంలో పంచాయతీ అధికారి రఘువరన్ సందర్శించారు. గ్రామపంచాయతీలో వివిధ రికార్డులను తనిఖీ చేశారు అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికల నిమిత్తం జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ లోని తరగతి గదులనుపోలింగ్ బూత్ లకోసం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వోదెల రామకృష్ణ ఎంపీఓ కృపాకర్ ప్రధానోపాధ్యాయులు కార్యదర్శి నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సమస్య తీర్చాలని ఎమ్మెల్యే కి వినతి

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నీటి సదుపాయము సరిగా లేదని,గ్రామ ఐజేతుల పోచమ్మ దేవాలయం దగ్గర నీటి సౌకర్యం లేదని రెండు ప్రదేశాలలో తక్షణమే బోరు,మోటార్లు మంజూరు ఇప్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ కు గ్రామ మాజీ సర్పంచ్ సామల లావణ్య వేణు,నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు ఎమ్మెల్యే స్పందించి త్వరలోనే నీటి సదుపాయం కల్పిస్తానని హామీ ఇస్తూ,వెంటనే జడ్పీ సీఈఓ కు సిఫారసు చేసినట్లు గ్రామ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్,మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్,జవ్వాజి సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బూత్ లో రెండు వందల సభ్యత్వాలు నమోదు చేయాలి శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల లోని దమ్మయ్యపేట గ్రామం లో భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు భాగంగ 224 నంబర్ భూత్ అధ్యక్షులు కనకణాల సురేష్ శక్తీ కేంద్రం ఇంచార్జీ కొలకాని సాయిబాబా అద్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ చల్ల శ్రీనివాస రెడ్డీ, పాల్గొని కార్యకర్తలకూ దిశా నిర్దేశం చేసారు.ప్రతి భూత్ లో 200 మంది సభ్యులు సభ్యత నమో దు అయ్యేల కృషీ చేయాలని శక్తీ కేంద్రం ఇంచార్జి కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో బొక్కెన అరుణ్ కుమార్, రేగుల రమేష్,దొంతరవేణి శంకర్, బొజ్జ మహేష్,ఆమ శేఖర్, బొజ్జ నీతిన్, కొలకని తిరుపతి,బొజ్జ శివమణి, డి.రవి, తునికి నవీన్, గుడిపెల్లి మహేష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూడూరు రైతు వేదిక లో పంట సాగు పై అవగాహన

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు రైతు వేదిక లో ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. శాస్త్రవేత్తలు యాసంగిలో కంది, పెసర, మినుము సాగు గురించి వివరించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా పూడూరు గ్రామ రైతు వేముల రా%శీ%రెడ్డి మాట్లాడుతూ యాసంగిలో సాగు చేసే పెసరు,మినుము అక్టోబరు మాసంలో కంటే జనవరి మాసంలో సాగు చేసుకుంటే మంచి దిగుబడులు పొందవచ్చని వారి యొక్క అనుభవాలను శాస్త్రవేత్త లతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పర్లపల్లి జ్యోతి,ఏఈవోలు జి.గ్రీష్మ, వి.మంజుల, యు.రాజేష్, రైతులు పాల్గొన్నారు.

## సీఎం,మంత్రి చిత్రపటాలకు పాలభిషేకం

**సూర్య సైదాపూర్**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లె గ్రామ శివారులోని చిలుకల వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి,పెర్కపల్లి నుండి వెన్కేపల్లికి బ్రిడ్జి నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి,రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు మంగళవారం పెరకపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాషవేణి రవీందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాలాభిషేకం చేసి వీటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,ప్రజలు మాట్లాడుతూ చిలకల వాగుపై బ్రిడ్జి నిర్మాణం లేక రైతులు,ప్రజలు వర్షాకాలంలో ఇతర గ్రామాలకు వెళ్లలేక నానా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే రెండు బ్రిడ్జిల నిర్మాణం కోసం 6కోట్ల 94లక్షలు మంజూరు చేశారని మంత్రి పొన్నంకు రుణపడి ఉంటామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్, జిల్లా నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్,గుండారపు శ్రీనివాస్, డాక్టర్ పోతరాజు శ్రీనివాస్,కానుగంటి బిక్షపతి, తిరుమల్, జంపయ్య, శ్రీనివాస్, తిప్పని కనకయ్య,చిమ్మని మల్లేష్,శ ొంకర్,మరుపాక రాజు, అంబాల ప్రేమ్ కుమార్,గుండవేని లక్ష్మణ్, పెద్ది తిరుపతి, రవీందర్, వెంకటయ్య, ప్రవీణ్,రాజమౌళి,చింతం వెంకటయ్య, కచ్చు రవి, పోతరాజు సుధాకర్, బిక్షపతి, తిప్పని శ్రీనివాస్, ఎండి సర్దార్,లి ంగయ్య,లచ్చయ్య,పిల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ తిరుమల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి అనేక సామాజిక సమస్యల పై, హ్యూమన్ ట్రాఫికింగ్, బాలికల సంరక్షణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, సైబర్ క్రైమ్ పై చైతన్యం మొదలగు అంశాలపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న 100 కు డయల్ చేసి పోలీస్ సహకారం తీసుకోవాలని అన్నారు. గెలుపొందిన వారికి ఎస్ఐ చే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ సమన్వయకర్త లింగారెడ్డి, ఐక్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ రేణుక, అధ్యాపకులు డాక్టర్ నరేందర్, డాక్టర్ మహిపాల్ రెడ్డి, డాక్టర్ ఓదెలు, డాక్టర్ స్వరూప రాణి, శ్రీమతి పల్లవి, రమ, సుమలత, మంగమ్మ, స్వప్న, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఎంసి నూతనంగా ఎన్నికైన సభ్యులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని ఆర్గోండ గ్రామంలో మంగళవారం రోజున రెడ్డి ఫంక్షన్ హాల్ లో సదశివనగర్ ఏఎంసి నూతనంగా ఎన్నికైన చైర్మన్ సంగ్య నాయక్, వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, డైరెక్టర్లు పెద్ద బాల్ రాజ్, సాయగౌడ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం రాజంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ, "రాజంపేట మండల రైతులు వడ్ల కల్లాలు మక్కల కొనుగోలు విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవిష్యత్తులో రైతులకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా సదశివనగర్ ఏఎంసి వారు పూర్తి స్థాయిలో సహకరించాలని



కోరుతున్నాను," అని తెలిపారు. అనంతరం, సదశివనగర్ ఏఎంసి చైర్మన్ సంగ్య నాయక్ మాట్లాడుతూ, "రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండే బాధ్యతను నేను స్వీకరిస్తున్నాను. మా మీద ఈ స్థాయి నమ్మకాన్ని ఉంచి, ఈ పదవికి నన్ను ఎంపిక చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, తాడ్వాయి మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సదశివనగర్ మండల అధ్యక్షులు సంగారెడ్డి, పద్మాజీ వాడి సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, రాజంపేట మండల యూత్ అధ్యక్షులు సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

**సూర్య బిక్కనూర్**



రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని, రేషన్ డీలర్ల సంఘ మండల అధ్యక్షుడు చంద్రం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువులో నిర్వహించిన రాష్ట్ర రేషన్ డీలర్ ల సమావేశానికి మండల రేషన్ డీలర్లు ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, రేషన్ డీలర్లకు గౌరవ వేతనం చెల్లించాలని, అధికారుల వేధింపులు మానుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. రేషన్ డీలర్ ల సదస్సుకు మండలంలోని రేషన్ డీలర్లు సామల భరత్ కుమార్, జగదీష్, చల్ల మల్లేశం, పసుల రమేష్, భాస్కర్ రెడ్డి, పుల్లూరి రామస్వామి మండల రేషన్ డీలర్లు తరలి వెళ్లారు.



# ఉచిత వైద్య శిబిరం



**సూర్య మాక్లూర్**

ండల కేంద్రంలో గల దాస్ నగర్ సాంఘిక సంక్షేమ డిగ్రీ బాలికల వసతి గృహంలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజస్వీ,డిప్యూటీ డిఎంహెచ్ఓ అంజనా,మరియు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి అశోక్ విచ్చేశారు. ఈ శిరంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను జిల్లా వైద్యాధికారి రాజస్వి వివరించారు. ఈ వైద్య శిబిరంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు,జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్,డాక్టర్ రవితేజ,డాక్టర్ లావణ్య,మండల వైద్యాధికారి డాక్టర్ సబిమొద్దీన్,సిహెచ్ఓ వెంకటేశం, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవ పథకం దినోత్సవం

**సూర్య సదాశివనగర్**

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్, కామారెడ్డి నందు జాతీయ సేవ పథకం దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ బృంద%శీ% ట్రాఫిక్ మేనేజ్మెంట్ మీద ఫ్లాష్ మోబ్ కార్యక్రమం చేస్తూ మర్కల్ గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ నినాదం "నేను కాదు మీరు" కాబట్టి ఎన్ ఎస్ ఎస్. విద్యార్థినులు సమాజ సేవ లో పునరంకితం అవ్వాలి, ప్రకృతి వైపరిత్యాలు , వరదలు, భూకంపాలు వంటివి వచ్చినప్పుడు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థినుల సేవలు అభినందనీయం జాతీయ సమైక్యత కు ఎన్ ఎస్ ఎస్ కృషి చేస్తుంది. ఈ విధముగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం లో భాగముగా వైస్ ప్రిన్సిపాల్ ఆర్. ఉదయిని,డాక్టర్ శ్రావణి, %చీూా% కార్యక్రమం అధికారి చంద్రకళ ,సభ్యురాళ్ళు నేహా , అఫ్ష , నవనీత, ఝాన్సీ ,అధ్యాపక బృందం ,విద్యార్థినులు పాల్గొన్నారు.






# వాలింటర్ల సేవలు అభినందనీయం

**సూర్య మోర్తాడ్**

ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, భూకంపాలు, వచ్చినప్పుడు వాలింటర్లు చేసే సేవలు అభినందనీయమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. టీ. పెద్దన్న అన్నారు. మంగళవారం మోర్తాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవ పథకం (ఎన్ యస్ యస్) దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ., వాలింటర్లు సమాజసేవలో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యతకు ఎన్ యస్ యస్ మరియు ఎన్ సి సి ఎంతో కృషిచేస్తుందన్నారు. అంతేగాకుండా గ్రామాలను దత్తత తీసుకొని ఎన్ యస్ యస్ పనిచేస్తుందన్నారు. డిగ్రీ కళాశాల వాలింటర్లు స్వచ్ఛత సేవలో పాల్గొన్నందుకు వారిని అభినందించారు. అనంతరం ఎన్ యస్ యస్, పి ఓ మరియు వైస్ ప్రిన్సిపాల్ మర్రిపల్లి భూపతి మాట్లాడుతూ., 1969 సంవత్సరం సెప్టెంబర్ 24 న గాంధీజీ శత జయంతి ఉత్సవాల సందర్బంగా ఎన్ యస్ యస్ ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులను సామాజిక సేవలో భాగస్వాములను చేయడం దీని ముఖ్యలక్షమన్నారు. ముందుగా వాలింటర్లు పచ్చదనం - పరిశుభ్రత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# కొలిక్కి వచ్చిన గ్రామాభివృద్ధి కమిటీ స్థలం

**సూర్య బిక్కనూర్**

మండల కేంద్రంలోని గ్రామాభివృద్ధి కమిటీకి సంబంధించిన పది గుంటల స్థలాన్ని కబ్జా చేశారంటూ గత నెల రోజులుగా అఖిలపక్ష నాయకులు వివిధ రకాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించగా, మంగళవారం అఖిలపక్ష నాయకులతోపాటు పట్టణంలోని అన్ని కుల సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీకి సంబంధించిన స్థలాన్ని కొన్న యజమాని వచ్చి స్థలానికి సంబంధించిన పేపర్లను అఖిలపక్ష నాయకులకు అందజేశారు. ఈనెల 28వ తేదీ గ్రామ అభివృద్ధి కమిటీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తానని హామీ ఇవ్వడంతో అఖిలపక్ష నాయకులు, కుల సంఘాల నాయకులు శాంతించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తాటిపాముల లింబాద్రి, తునికి వేణు, అందే దయాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గంగల భూమయ్య, నరసింహారెడ్డి, సుబ్బారావు, ప్రభాకర్, ఉప్పరి సాయిలు, అన్ని కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

**సూర్య రాజంపేట**

సి.ఏం.ఆర్. బియ్యం త్వరితగతిన సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున రాజంపేట లోని శంకధార రైస్ మిల్లు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైసెమిల్లు కు కేటాయించిన వరి ధాన్యం ను తొందరగా సి.ఏం.ఆర్. సరఫరా చేయాలని అన్నారు. రైస్ మిల్లులో వరి ధాన్యం బస్తాలను లెక్కించే విధంగా పేటాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్, రాజంపేట తహసీల్దార్ అనిల్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఆకు ఎండు తెగులు సోకిన పంట పొలాల పరిశీలించిన ఎంఎల్ఏ

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ మండల్ మరియు సాలూర మండలంలోని పలు గ్రామాలు వరిలో ఆశించిన బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించిన పంట పొలాల్ని రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం, చెరుకు వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు పరిశీలించడం జరిగింది. రైతులకు పంటల పైన అవగాహన సదస్సు కల్పించారు. ఏ పంటలు వేసుకుంటే ఆదాయం ఎక్కువ ఉంటుందని రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, బోధన్ ఎమ్మార్వో విట్టల్ సాలురా ఎమ్మార్వో శశి భూషణ్ మానాల మోహన్ రెడ్డి గంగా శంకర్ నాగేశ్వరరావు నరేందర్ రెడ్డి దాము మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్ అల్లే రమేష్ రవి గణపతి రెడ్డి సాలంపాడు మాజీ సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# గుంతను పుడ్చారు

## - సూర్య కథనానికి స్పందన

**సూర్య సదాశివనగర్**

సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామ సమీపంలోని ఒకటవ పులుగు వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కోతకు గురి కావడం గుంత ప్రమాదకరంగా ఉండడంతో సోమవారం "సూర్య" దినపత్రికలో 'పొంచి ఉన్న ప్రమాదం' అనే వార్త ప్రచురితమైంది. వార్తకు అధికారులు స్పందించారు. అధికారుల ఆదేశాల మేరకు వెంటనే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మొరం పోసి సిబ్బంది గుంతను పూడ్చారు. సమస్యను పరిష్కరించిన 'సూర్య' ను వాహనదారులు, గ్రామస్తులు అభినందించారు.

సూర్య ఎఫెక్ట్

